









# ఫుల్ జిగేల్!

**జిల్లాలో** వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా మొదలైంది. ఇకనుంచి ప్రతీ రోజు వ్యవసాయానికి త్రీఫేజ్ కరెంట్ నిరంతరం సరఫరా కానుంది. రైతులు వేసే ప్రతీ పంటకు పుష్కలంగా నీరు అందనుంది. లైన్ల మరమ్మతులు చేసి, నెలక్రితం ప్రయోగాత్మకంగా విద్యుత్‌ను సరఫరా చేసిన రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా సోమవారం నుంచి నిరంతరాయ విద్యుత్‌ను అందజేస్తోంది. వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా కావడంతో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో వినియోగం 13 మిలియన్ల యూనిట్లకు పెరిగింది. నాట్లు, ఇతర అవసరాల కోసం జనవరి, ఫిబ్రవరి నెలలో 15 నుంచి 16 మిలియన్ల యూనిట్ల వరకు అవసరం అవుతుందని ట్రాన్స్‌కో అధికారులు పేర్కొంటున్నారు. మొత్తంగా విద్యుత్ కోతల నుంచి.. నిరంతర విద్యుత్ స్థితికి చేరడంతో ఉభయ జిల్లాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- జిల్లాలో వ్యవసాయానికి మొదలైన 24 గంటల విద్యుత్ సరఫరా
- ఉభయ జిల్లాల్లో 13 మిలియన్ యూనిట్లకు పెరిగిన వినియోగం
- జనవరి, ఫిబ్రవరి నెలల్లో మరింత పెరిగే అవకాశం
- అన్నదాతల హర్షం


# ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



## నిజామాబాద్

16

సోమవారం 1 జనవరి 2018


ఆదివారం గరిష్ఠ ఉష్ణోగ్రత 30.1 । కనిష్ఠం 13.9

# ఉత్తర తెలంగాణపై కాంగ్రెస్ నేతల దృష్టి

- ఏడాది ముందుగానే ఎన్నికలకు సమాయత్తం
- గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతంపై దృష్టి
- రైతుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు
- ఈనెల 6న ఆర్మూర్ పట్టణంలో భారీ బహిరంగ సభ
- హాజరుకానున్న పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి

14






ఆదివారం అర్ధరాత్రి కేక్ కట్ చేస్తున్న యువతులు

# నూతన జోష్

- కొత్త సంవత్సరానికి యువత ఘన స్వాగతం
- అర్ధరాత్రి ఆటాపాటలతో 2017కు వీడ్కోలు
- ఆఫర్లతో ఆకట్టుకున్న రెస్టారెంట్లు, హోటళ్లు
- కిక్కిరిసిన బేకరీలు, మాంసం దుకాణాలు
- జిల్లా వ్యాప్తంగా భారీగా మద్యం అమ్మకాలు

.....లోపలి పేజీల్లో



ఆంధ్రజ్యోతి
2
సోమవారం 1 జనవరి 2018
www.andhrajyothy.com
Y.U.V.A
యువ



# స్మార్ట్ యూత్!

- నయా స్మార్ట్ ఫోన్‌లపై యువత ఆసక్తి
- ఎక్కువ ఫీచర్లు ఉన్న ఫోన్‌లపై మోజు
- మార్కెట్‌లో నూతన మోడల్ ఫోన్లు




స్మార్ట్‌ఫోన్‌లపై యువతలో రోజురోజుకూ క్రేజ్ పెరిగిపోతోంది. మార్కెట్‌లోకి ఏ కొత్త స్మార్ట్‌ఫోన్ వచ్చినా అది యువత చేతుల్లోకి వెళ్లిపోతోంది. రానురాను యువతకు వ్యామోహంగా మారిపోతుంది. సెల్‌ఫోన్ లేకపోవడాన్ని నేటి యువత నామూషిగా ఫీలవుతున్నారంటే స్మార్ట్‌ఫోన్‌లు నేడు యువత జీవితంలో భాగస్వామ్యం అయిపోయాయి. కొత్త ఫీచర్లు ఉన్న స్మార్ట్‌ఫోన్‌లకు క్రేజ్ బాగా ఉంది. పాత మోడల్ ఫోన్‌లను నేటి యువత ముట్టుకోవడంలేదు. సెల్‌ఫోన్ ప్రస్తుతం ప్రతీ ఒక్కరి జీవితంలో భాగమైపోతే ఖరీదైన ఫోన్‌లు మాత్రం యువతకు స్టేటస్ సింబల్‌గా మారాయి. ఇటీవల స్మార్ట్‌ఫోన్‌లపై జరిపిన సర్వేలో యువత వాడుతున్న ఖరీదైన ఫోన్‌లలో 15శాతం కూడా వారి తల్లిదండ్రులు వాడడం లేదని తేలింది. చిన్న నుంచి పెద్ద వరకు వయస్సుతో సంబంధం లేకుండా ఎవరి చేతుల్లో చూసినా స్మార్ట్‌ఫోన్‌లే కనబడుతున్నాయి. నేటి యువత అభిరుచికి అనుగుణంగా కంపెనీలు సైతం నిత్యం ఏదో ఒక మోడల్ మార్కెట్‌లో విడుదల చేస్తున్నాయి. ఈ మధ్యకాలంలో మొబైల్ కంపెనీల మధ్య పోటి పెరిగి స్మార్ట్‌ఫోన్‌ల ధరలు కొంత తగ్గడంతో వీటి అమ్మకాలు పెరిగాయి. మొబైల్ కంపెనీలుసైతం వాటి ఉనికిని కాపాడుకునేందుకు కొత్తకొత్త ఫిచర్లతో యువతను కట్టిపడేస్తున్నాయి.

## ఎంత రేటైనా.. కొనాల్సిందే!

ఒకప్పుడు రూ, 5వేల ఫోన్‌నే ఖరీదైన ఫోన్‌గా భావించేవారు. కానీ ఇప్పుడు రూ. 10వేల నుంచి 15వేల ఫోన్‌సైతం యువత దృష్టిలో చౌకగా మారింది. రూ. 20వేల నుంచి 50 వేల ధరలు ఉన్న స్మార్ట్‌ఫోన్‌వైపే నేటి యువత దృష్టిపెడుతున్నారు. వారం రోజుల్లోనే మార్కెట్‌లోకి వచ్చిన స్మార్ట్‌ఫోన్‌లు పాతబడిపోతున్నాయంటే నేటి తరం అభిరుచిలు ఏ విధంగా ఉన్నాయో అర్థమవుతుంది. మార్కెట్‌లో మాదిరిగానే యువత చేతుల్లో ఆరు నెలలకు మించి ఏ ఫోన్ ఉండడంలేదు.

## స్మార్ట్‌ఫోన్ల వెల్లువ

ఆపిల్ ఐఫోన్‌తో పాటు సామ్‌సంగ్, నోకియా, ఒప్పో, వివో, మైక్రోమ్యాక్స్, సోని, హెచ్‌టీసీ, కార్బన్, వీడియోకాన్, హానర్, వన్‌ప్లస్5, కంపెనీలు మార్కెట్‌లో కొత్తకొత్త ఫోన్‌లను ప్రవేశపెడుతున్నాయి. గత యేడాదిగా ఈ కంపెనీలు సుమారు 172 కొత్త స్మార్ట్‌ఫోన్లను మార్కెట్‌లో ప్రవేశపెట్టగా కొంతకాలంగా ఈ సంఖ్య మరింత పెరిగింది. కొత్త కొత్త ఫీచర్లు ఉన్న ఫోన్లకు మార్కెట్‌లో మంచి ఆదరణ ఉంది.

## క్రేజ్ మోడల్స్ ఇవే..

ప్రస్తుతం మొబైల్ మార్కెట్‌లో ఆపిల్ ఐఫోన్ ఎక్స్, వన్‌ప్లస్5టి, సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్8, గూగుల్ పిక్సల్2 ఎక్సెల్, హెచ్‌టీసీ యూ11, సామ్‌సంగ్ గెలాక్సీ నోట్8, ఎల్‌జి6, సోని ఎక్స్‌పిరియా, లెనోవో, హానర్8, మోటో జీ5, రెడ్మీఫోర్ లాంటి స్మార్ట్‌ఫోన్‌లు మార్కెట్‌లో లభిస్తున్నాయి.




### సెల్ఫీ పిచ్చి..

యువతలో స్మార్ట్‌ఫోన్‌లో సెల్ఫీ ఫోటోలు తీయడం పిచ్చిగా మారింది. మొబైల్ కంపెనీలు సైతం యువత క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక సెల్ఫీ ఫీచర్లు ఉన్న ఫోన్‌లను మార్కెట్‌లోకి తెస్తున్నాయి.

### అరచేతిలో ప్రపంచం..

ప్రస్తుతం యువతకు స్మార్ట్‌ఫోన్ ఉంటే చాలు ఇక ఏమి అవసరం లేదు. పర్స్‌లో డబ్బులు లేకున్నా స్మార్ట్‌ఫోన్ అందులో బ్యాలెన్స్ ఉంటే చాలు ఈ ప్రపంచంలో ఏదైనా కొనవచ్చు. స్మార్ట్‌ఫోన్ ద్వారానే ఆన్‌లైన్ షాపింగ్, సినిమా, ఫ్లైట్ టికెట్స్ ఒక్కటేమిటి ఇలా ఎన్నో పనులను స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా చేయవచ్చు. ఇంటి నుంచైనా, ఎక్కడినుంచైనా స్మార్ట్‌ఫోన్ ద్వారా అన్ని రకాల సేవలను పొందవచ్చు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో సినిమాలు కూడా చేసే అవకాశం ఉండడంతో స్మార్ట్‌ఫోన్‌లకు యువత బానిసలుగా మారుతున్నారని నిపుణులు చెబుతున్నారు. స్మార్ట్‌ఫోన్ ద్వారానే మెయిల్స్ పంపడం, ఫేస్‌బుక్, వాట్సాప్ వంటివి యువత స్మార్ట్‌ఫోన్‌లు ఆకర్షించడానికి కారణమవుతున్నాయి.

- నిజామాబాద్అర్బన్

### స్మార్ట్ ఫోన్ల అమ్మకాలు పెరిగాయి...

**- మోయిజ్, హైటెక్ మొబైల్ షాపు యజమాని, నిజామాబాద్**

గతంతో పోలిస్తే స్మార్ట్ ఫోన్ల అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. గతంలో ఒకటి రెండు ఆప్షన్లు ఉండే ఫోన్‌లు అందుబాటులో ఉండేవి. ప్రస్తుతం కాలానికి అనుగుణంగా యువత ఏమి కోరుకుంటున్నారో కంపెనీలు అలాంటి ఫీచర్లతో ఫోన్‌లను మార్కెట్‌లోకి తెస్తున్నాయి. యాపిల్, సాంసంగ్, వన్‌ప్లస్5, నోకియా, మోటోరొలా, సోని లాంటి కంపెనీలు అనేక రకాల ఫోన్లను మార్కెట్‌లోకి తీసుకొస్తున్నాయి. రూ.25వేల లోపే ఆధునిక ఫీచర్లు ఉన్న ఫోన్లు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి.



### స్మార్ట్‌ఫోన్ అంటే ఇష్టం..

**- బిట్టు, విద్యార్థి, నిజామాబాద్ జిల్లా**

స్మార్ట్‌ఫోన్ అంటే ఇష్టం. ఫోన్ ఉంటే చాలు ఏదైనా క్షణాల్లో తెలుసుకోవచ్చు. నెట్ సౌకర్యం ఉన్న ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచం మనముందున్నట్టే ఉంటుంది. కాలానికి అనుగుణంగా మార్కెట్‌లో వస్తున్న ప్రతీ ఫోన్ గురించి తెలుసుకుంటా.



### అన్ని పనులు ఫోన్‌తోనే..

**- హరీష్, ప్రయివేట్ ఉద్యోగి, నిజామాబాద్ జిల్లా**

ప్రస్తుతం ఇంటర్నెట్ అభివృద్ధి చెందిన తర్వాత స్మార్ట్‌ఫోన్ ద్వారానే అన్ని పనులు క్షణాల్లో జరిగిపోతున్నాయి. మూవీ టిక్కెట్స్‌తో పాటు పవర్ బిల్, బ్యాంకు లావాదేవీలతో పాటు వార్తా సమాచారాలు ఫోన్ ద్వారానే జరుగుతున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా స్మార్ట్‌ఫోన్‌లు రోజుకొకటి మార్కెట్‌లోకి వస్తున్నాయి. మార్కెట్‌లో లభిస్తున్న ఫోన్లు అందుబాటు ధరల్లో లభించడంతో యువతను బాగా ఆకట్టుకుంటున్నాయి.

## హున్సా రైతుకు ఉత్తమ రైతు పురస్కారం


రైతును సన్మానిస్తున్న మంత్రులు

**బోధన్‌రూరల్, డిసెంబర్ 31:** మండలంలోని హున్సా గ్రామానికి చెందిన డీఎస్ శివయ్య రాష్ట్రస్థాయి ఉత్తమ రైతు పురస్కారం అందుకున్నారు.హైదరాబాద్‌లో మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఈటెల రాజేందర్, హరీష్‌రావు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. సేంద్రియ వ్యవసాయంలో ఆయన పంటలు సాగు చేసి నందుకుగాను ఆయనను ఉత్తమ రైతు పురస్కారానికి ఎంపిక చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

## హాస్టల్‌లో సీసీ కెమెరాలు తొలగించాలని విద్యార్థినుల ధర్నా



టీయూ బాలికల వసతి గృహం వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థినులు

**డిచ్‌పల్లి, డిసెంబరు31:** టీయూలోని బాలికల వసతి గృహంలో నిబంధనలకు విరుద్ధంగా హాస్టల్ గదుల్లో యూనివర్సిటీ అధికారులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం తగదని, వెంటనే అట్టి కెమెరాలను తొలగించాలని ఆదివారం బాలికల వసతి గృహం విద్యార్థినిలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బాలికల వసతి గృహంలో కనీసం తాగునీరు లేదని, హాస్టల్ గదులలో కనీస సౌకర్యాలు లేక గత కొంతకాలంగా తాము ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినిలు భవాని, రాణి, జ్యోత్స్న, సంజన, రమ్య, మానస, తదితరులు పేర్కొన్నారు. అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని టీయూ రిజిస్ట్రార్‌కు వారు అందజేశారు.

**టీయూపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యామండలి నిర్లక్ష్యం : సంతోష్‌గౌడ్**



మాట్లాడుతున్న విద్యార్థి జేఏసీ జిల్లా అధ్యక్షుడు

టీయూపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యామండలి నిర్లక్ష్యాన్ని ఖండిస్తున్నట్లు జిల్లా నిరుద్యోగ జేఏసీ అధ్యక్షుడు సంతోష్‌గౌడ్ ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. ఆదివారం టీయూలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉన్నత విద్యా మండలి 2018-19 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ కోర్సులకు రాష్ట్రస్థాయి ప్రవేశపోటీ పరీక్షల షెడ్యూల్ ప్రవేశపెట్టగా అందులో రాష్ట్ర స్థాయి ఎంట్రన్స్ నిర్వాహక బాధ్యతలు అప్పగించారు. ఉస్మానియా, జేఎన్‌టీయూ, కాకతీయ విశ్వవిద్యాలయాల తర్వాత తెలంగాణ యూనివర్సిటీ అతిపెద్ద యూనివర్సిటీ. దీని పరిధిలో 80 ప్రభుత్వ, 100 ప్రయివేటు కళాశాలలు ఉన్నా ఒక్క సెట్ నిర్వాహన కూడా ప్రభుత్వం యూనివర్సిటీకి అప్పగించకపోవడం టీయూని, జిల్లా ప్రజలను అవమానించడమే అన్నారు. ఇప్పటికైనా జిల్లా ప్రజాప్రతినిధులు ఈ వివక్షపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట ప్రేమ్, సురేష్, చందర్, నితీష్, శ్రీహరి, తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ స్థాయి పిస్టుబాల్ పోటీలకు
# పడకల్ విద్యార్థులు

**జక్రాన్‌పల్లి, డిసెంబరు 31 :** అంతర్జాతీయస్థాయి బాలబాలికల పిస్టుబాల్ పోటీలకు మండలంలోని పడకల్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల పీఈటీ శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. హైదరాబాద్‌లో డిసెం బర్ 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించిన జాతీయస్థాయి పిస్టుబాల్ పోటీల్లో లావణ్య, వినీత, అరవింద్, ప్రశాంత్ మరో నలుగురు విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబర్చారు. ఇందులో ప్రతిభ కనబర్చిన లావణ్య, వినీత, అరవింద్, ప్రశాంత్‌లు అంతర్జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరు జాతీయ (ఇండియా) జట్టు తరఫున ఆడనున్నారు. అమెరికాలో వచ్చే జూలైలో నిర్వహించే అంతర్జాతీయ స్థాయి పిస్టుబాల్ పోటీల్లో నలుగురు విద్యార్థులు పాల్గొంటారని ఆయన వివరించారు. అంతవరకు హర్యాణా, ఛండీఘర్, డార్జిలింగ్‌లో ఈ నలుగురు విద్యార్థులు అంతర్జాతీయస్థాయి పిస్టుబాల్ పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ పొందుతారని తెలిపారు. ఈ సందర్భంగా నలుగురు విద్యార్థులను వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయుల బృందం, పడకల్ గ్రామస్తులు అభినందించారు.

## రేపటి నుంచి మండలంలో గ్రామ సభలు

**కామారెడ్డి రూరల్, డిసెంబరు31:** కామారెడ్డి మండలంలోని గ్రామాల్లో మంగళవారం నుంచి గ్రా మ సభలు నిర్వహిస్తున్నట్లు ఈవోపీఆర్డీ నాగేశ్వర్ తెలిపారు. 2న చిన్నమల్లారెడ్డి, నర్సన్నపల్లి, తిమ్మక్‌పల్లి, అడ్లూర్, 3న పాత రాజంపేట, రామేశ్వర్‌పల్లి, లింగాయపల్లి, గర్గుల్, 4న దేవునిపల్లి, సరంపల్లి, షాబ్దిపూర్, 5న క్యాంసంపల్లి, లింగాపూర్, గూడెం, 6న ఇస్రోజివాడి, టేక్రియాల్, ఉగ్రవాయి గ్రామల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభలకు గ్రామ పాలకవర్గ సభ్యులు, ప్రజలు హాజరు కావాలన్నారు

# మక్కలకు మద్దతేది..?

- మద్దతు ధర లేక బోరుమంటున్న రైతులు
- పంట పండించినా ఫలితం లేదంటున్న రైతులు

**తాడ్వాయి, డిసెంబరు31:** ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధర లేకపోవడంతో రైతులు బోరుమని విలపిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిసారి రైతులను అన్ని విధాలుగా అదుకుంటామని చెప్పిన ఫలితం లేకుండా పోతోంది. ఖరీఫ్‌లో సాగు చేసుకున్న మొక్కజొన్నలకు మద్దతు ధర లేకపోవడంతో రైతులు విలవిలలాడిపోతున్నారు. ప్రభుత్వం రైతులకు మద్దతు ధర అందించడం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన ఆ కేంద్రాలు నామమాత్రమే అయ్యాయి. ప్రభుత్వం ఏ-గ్రేడ్ మొక్కజొన్నలు మాత్రమే కొనుగోలు చేయాలని ఆంక్షలు విధించడంతో రైతులకు కొనుగోలు కేంద్రాలు ఉపయోగకరంగా లేకుండా పోయాయి. కొనుగోలు కేంద్రాలకు తీసుకోచ్చిన మొక్కజొన్నలను సదరు అధికారులు తీసుకోవడం లేదు. మొక్కజొన్నలు ఏ-గ్రేడ్‌లోకి రావడం లేదని అందుకోసమే మొక్కజొన్నలను ఈ కొనుగోలు కేంద్రంలో స్వీకరించబడవని తిప్పి పంపుతున్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బయట మార్కెట్‌లో దళారులు క్వింటాలు మొక్కజొన్నలను రూ.1150 నుంచి రూ.1200లకు కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులకు ఈ ధర గిట్టుబాటు కావడం లేదు. తాము రాత్రనకా, పగలనకా కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర లేకుంటే ఎలా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏ-గ్రేడ్ ధాన్యాన్నే కాకుండా బీ-గ్రేడ్ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఏ-గ్రేడ్ ధాన్యం మాత్రమే కొనుగోలు చేయడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. గత్యంతరం లేక బయట దళారులకు తక్కువ ధరకు మక్కలను విక్రయించుకోని నష్టపోతున్నారు. కనీసం తాము పెట్టిన పెట్టుబడులైన రావడం లేదని రైతులు అవేధన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలోని తాడ్వాయి, సదాశివనగర్, గాంధారి, రాజంపేట, రామారెడ్డి, లింగంపేట, మాచారెడ్డి మండలాల్లో ప్రధానంగా పండిస్తారు. ఎకరాకు 25 క్వింటాళ్ల నుంచి 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ఒక్కో ఎకరాకు మొక్కజొన్నలు పండించడానికి రూ.15 వేల నుంచి రూ.22 వేల వరకు పెట్టుబడి అవుతుందని రైతులు తెలిపారు. పండించిన పంటకు కనీసం మద్దతు ధర ఉంటే గిట్టుబాటు అయ్యేదని వారు వాపోతున్నారు. మార్కెట్‌లో మద్దతు ధర లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు రూ.1425 మద్దతు ధర చెల్లిస్తున్నారు. ఏ-గ్రేడ్ ధాన్యంతో పాటు బీ-గ్రేడ్ ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కొరుతున్నారు.జనవరి నెలాఖరు వరకు కొనుగోలు కేంద్రాలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కొరుతున్నారు.




తాడ్వాయిలో రైతులు ఆరబెట్టిన మక్కలు

### ఇంటర్వ్యూ

#### పాఠశాల కోసం స్థల సేకరణ చేస్తున్నాం



**పుష్పలత, బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, లింగంపేట**

**ఆంధ్రజ్యోతి:** లింగంపేట గురుకుల పాఠశాలను తాడ్వాయిలో నడుపుతున్నారు కదా. లింగంపేటలో పాఠశాలను తరలించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారా?

**ప్రిన్సిపాల్:** లింగంపేటలో గురుకుల పాఠశాల నడపడానికి సరైన భవనం అందుబాటులో లేకపోవడంతో తాడ్వాయి బాలికల గురుకుల పాఠశాలలో పాఠశాలను నడుపుతున్నాం.లింగంపేట మండలం బూర్గిద్ద గ్రామ శివారులో పాఠశాల కోసం స్థలాన్ని సేకరించడం జరిగింది.

**ఆంధ్రజ్యోతి:** గురుకుల పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు?

**ప్రిన్సిపాల్:** గురుకుల పాఠశాలలో మొత్తం 200ల మంది విద్యార్థులు ఉన్నారు.

**ఆంధ్రజ్యోతి:** పాఠశాలలో ఎంత మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు?

**ప్రిన్సిపాల్:** గురుకుల పాఠశాలలో 16 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. అందులో 11 మంది పార్ట్‌టైం సిబ్బంది కాగా 4 ఔట్ సోర్సింగ్‌పై, ఒకరు రెగ్యూలర్ స్టాఫ్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

**ఆంధ్రజ్యోతి:** పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నాయి?

**ప్రిన్సిపాల్:** పాఠశాలలో ముఖ్యంగా సరైన భవనాలు లేకపోవడంతో ఇబ్బందులు ఉన్నాయి. పాఠశాలకు భవనాలు అవసరం ఉన్నాయి. పాఠశాలకు ప్రత్యేక భవనాలు ఏర్పాటు అవుతే తాడ్వాయి నుంచి పాఠశాలను లింగంపేటకు మార్చబడుతుంది.

### లెన్స్ స్టోరీ

#### వృథాగా ఉంటున్న మినీ నీటి ట్యాంకు



మండలంలోని బ్రాహ్మన్‌పల్లి పాఠశాల అవరణలో మినీ ట్యాంకు నీరు లేక వృథాగా ఉంటుంది. ట్యాంకులోకి నీటి సరఫరా కాకపోవడంతో విద్యార్థులు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అనంతరం తాగడానికి నీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ట్యాంకులోకి నీరు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకో వాలని విద్యార్థుల తల్లిదండ్రులు కొరుతున్నారు.

**- తాడ్వాయి**

## బురుజు కూల్చివేతపై కలెక్టర్‌కు ఫిర్యాదు



మోతెలో చారిత్రక కట్టడాన్ని ఎక్స్‌కవేటర్‌తో కూల్చివేస్తున్న దృశ్యం

**లింగంపేట, డిసెంబరు31 :** మండలంలోని మోతె గ్రామంలో నిజాం కాలంనాటి బురుజును కొందరు కూల్చివేశారని కూల్చివేసిన వారిపైచర్యలు తీసుకోవాలని కలెక్టర్ సత్యనారాయణకు, ఎస్సై శ్రీధర్‌రెడ్డిలకు ఫిర్యాదు చేశారు. గ్రామనికి చెందిన అజ్‌గారిబేగంకు చెందిన చారిత్రక కట్టడంను వారి కుటుంబ సభ్యులు వారిపూర్వికుల చరిత్రకు చిహ్నంగా కాపాడుకుంటున్నామని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. వీరు గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. గతంలో గ్రామస్థుల కోరిక మేరకు గ్రామాభివృద్ధి కోసం కొంత స్థలాన్ని ఇచ్చామని బురుజుతో పాటు ఉన్న కొంత స్థలాన్ని తమ పూర్వికులకు చిహ్నంగా కాపాడుకుంటున్నామని వారు తెలిపారు. తమకు ఎలాంటి సమాచారం అందించకుండా చారిత్రక కట్టడాన్ని కూల్చివేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా కూల్చివేతకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మద్యం ధరలను పెంచిన వైన్స్ యజమానులు

**లింగంపేట, డిసెంబర్ 31 :** లింగంపేట మండలంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండలంలో చికెన్, మద్యం విక్రయాలు జోరందుకున్నాయి. చికెన్ సెంటర్లు జనంతో కిక్కిరిసాయి. కిలో చికెన్ రూ.167, వండి ఇవ్వడానికి కిలోకు రూ.100తీసుకుంటున్నారు. మద్యం కోసం జనం వైన్స్ దుకాణం ముందు బారులు తీరారు. ఇదే అదనుగా వైన్స్ యజమాని మద్యం ధరలను పెంచి విక్రయిస్తున్నాడని మద్యం ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఎక్సైజ్ అధికారులకు పిర్యాదు చేశారు. ఒక బీరుకు రూ.10నుంచి 20, ఇతర మద్యం బాటిళ్లకు రూ. 30నుంచి రూ.100వరకు అధిక ధరలకు విక్రయించినట్లు వారు తెలిపారు. వైన్ యజమానిపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



హోటళ్ల వద్ద వంటలు చేయిస్తున్న దృశ్యం

## ఒగ్గు కథ కళాకారుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కామారెడ్డి రూరల్, డిసెంబరు31:** కామారెడ్డి మండలం లింగాయపల్లికి చెందిన ఒగ్గుకథ కళాకారుడు నంగిరమేశ్ ఆకాల మృతికి తెలంగాణ జానపద కళాకారుల సంఘం జోనల్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కళాకారుని కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆ కుటుంబానికి రూ.3 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ నాయకులు రెడ్డిరాజయ్య, విశ్వనాథం, అనంద్‌రావు, షైపాల్‌రావు, నర్సింలు, బ్రహ్మయ్య, సిద్దాగౌడ్, బాల్‌రాజు వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి పరామర్శ

**రామారెడ్డి, డిసెంబరు31:** రామారెడ్డి మండల కేంద్రంలోని అశోక్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఒడ్డెపల్లి సుభాష్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు రూ.5000ల ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల గర్గుల్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో లేగల అశోక్ మృతి చెందడంతో అతని కుటుంబం అనాథలయ్యారని అందుకే అతని కుటుంబాన్ని పరామర్శించి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా అదుకోవాలని ఆయన ఈసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాస్, కాసర్ల రాజేందర్, భైరయ్య, మెడికల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్, సబాసు సలాక గుణా హమాలీ యూనియన్ కమిటీ ఎన్నిక

**కామారెడ్డి, డిసెంబరు31:** కామారెడ్డి సిమెంట్, సబాసు సలాక గుణా హమాలీ యూనియన్ కమిటీ ఎన్నికను ఆదివారం ఎన్నుకున్నారు. సీఐటీయూ నాయకులు రాజనర్సు ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశాన్ని స్థానిక సంఘ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యంగా హమాలీ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ చట్టం చేయాలని భవన నిర్మాణ కార్మికుల మాదిరిగా ఇన్సురెన్స్ చట్టం చేయాలని హమాలీ కార్మికులకు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టివ్వాలని సమావేశంలో తీర్మాణించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆధ్యక్షుడిగా వెంకట్, ఉపాధ్యక్షుడిగా రాజు, ప్రధాన కార్యదర్శిగా రాజు, సహాయకార్యదర్శిగా భరత్, కోశాధికారిగా రామస్వామి, సలహదారులుగా చంద్రంలను ఎన్నుకున్నారు.

## నేడు చిన్నమల్లారెడ్డిలో అయ్యప్ప మహాపడిపూజ

**కామారెడ్డి రూరల్, డిసెంబరు31:** కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో సోమవారం అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామ అయ్యప్ప సేవా సమితి ప్రతినిధులు తెలిపారు. స్థానిక వెంకటేశ్వర ఆలయంలో సాయంత్రం 4గంటలకు పూజా కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. అయ్యప్ప స్వామికి విశేషంగా అభిషేకాలు, మేట్ల పూజ, అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు వారు పెర్కొన్నారు.

## మొండి మైసమ్మ ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

**కామారెడ్డి రూరల్, డిసెంబరు31:** కామారెడ్డి మండలం సరంపల్లి గ్రామ శివారులో ఆదివారం మొండి మైసమ్మ ఆలయ నిర్మాణ పనులను సర్పంచ్ ముల్కా రాజు, దాతలు లద్దూరి కృష్ణ యాదవ్, కోపూరి బాల్‌రాజు, సిద్దిరాములు ప్రారంభించారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**మాక్లూర్ డిసెంబరు31:** మండలంలోని మాక్లూర్ గ్రామంలో ఆదివారం సీఎం కేసీ ఆర్, ఎంపీ కవిత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి చిత్ర పటాలకు బంజార సంఘ నాయకులు క్షీ రాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లత, తదితరులు పాల్గొన్నారు.


సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

## '2018లో ఇంటింటింకీ తాగునీరు'



**ఆర్మూర్, డిసెంబరు31:** 2018లో మిషన్ భగీరథ పనులు పూర్తి చేసి ఇంటింకి తాగునీరందిస్తామని బాల్కొండ ఎమ్మెల్యే, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఈసంవత్సరంలో ప్రజలకు అంతాబాగా జరగాలని, వర్షాలు సమృద్ధిగా కురువాలని ఆకాంక్షిం చారు. ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి ఫలాలను ఈయేడు అందించబోతున్నారన్నారు. ఇం టింటికి తాగునీరు, 24 గంటల విద్యుత్ అందించడ మేగాక, శ్రీరాంసాగర్ పునరు జ్జీవం పనులు పూర్తిచేసి సాగు నీరందిస్తామన్నారు.

## 8,9 వార్డులలో సీసీ డ్రైన్ పనుల ప్రారంభం

**ఆర్మూర్‌అర్బన్, డిసెంబరు31:** ఆర్మూర్ పట్ట ణంలోని 8,9 వార్డులలో సీసీ డ్రైన్ పనులను ఆది వారం మున్సిపల్ చైర్ పర్సన్ స్వాతిసింగ్ బబ్లు ప్రా రంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడు తూ 9వ వార్డులో 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి కేటాయించిన రూ.5లక్షలతో ఈ పనులు చేపడుతున్న ట్లు తెలిపారు. 8వ వార్డులో ఆరుకోట్ల నిధులనుంచి కేటాయించిన రెండు లక్షల రూపాయలతో ఈ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సి లర్ కోగుల నర్సయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆర్మూర్‌లో న్యూ ఇయర్ సందడి

**ఆర్మూర్‌అర్బన్, డిసెంబరు31:** ఆర్మూర్ పట్టణ ప్రజ లు ఆదివారం న్యూఇయర్ సంబరాలు ఘనంగా జరు పుకున్నారు. దీంతో కొత్త సంవత్సరం సందడి నెలకొంది. రాత్రి పాత సంవత్సరానికి గుడ్‌బై చెప్పి కొ త్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రజలు సిద ్ధమయ్యారు. పోలీసులు మద్యం సేవించి బైక్‌లపై తిరు గుతే కఠిన చర్యలు తీసుకుంటాం. డ్రంక్‌అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడంతో కొంద రు దూరప్రాంతాలలో విందులు వినోదాలకు వెళ్లారు. ఆలయాలను సుందరంగా ముస్తాబు చేశారు.

## కాంగ్రెస్ పార్టీలోకి టీడీపీ శ్రేణులు

**నందిపేట,డిసెంబరు 31:** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర నాయకులు రేవంత్ రెడ్డి సమక్షంలో రాజారాం యాదవ్ ఆధ్వ ర్యంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులను ఒక్కొక్కరిగా మాజీ స్పీకర్ కేఆర్ సురేష్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డికి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో తల్వేద, నందిపేట, వన్నెల్(కె), నూత్‌పల్లి, మారంపల్లి, తధితర గ్రామాలకు చెందిన నాయకులు ఉన్నారు.

## 'హామీల అమలులో ప్రభుత్వం విఫలం'

**ఆర్మూర్, డిసెంబరు 31:** హామీల అమలులో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం. రమేష్‌బాబు అన్నారు. ఆదివారం ఆర్మూర్‌లో జరిగిన తెలం గాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక మం డల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసం గించారు. రాష్ట్రంలో దళితులు, మైనార్టీలు, ఎంబీ సీలు, మహిళలపై దాడులు జరుగుతున్నాయని, గ్రామాలలో వీడీల ఆగడాలు పెరిగిపోయా య న్నారు. టీమాస్ ఆధ్వర్యంలో జనవరిలో ప్రజా సమస్యలపై ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ సదస్సుకు జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు పి. వెంకటేష్ అధ్యక్షత వహించగా, ఎరుకల సంఘ జిల్లా కార్యదర్శి కుతాడి ఎల్లయ్య, గిరిజన సం ఘం నాయకుడు లాల్యానాయిక్, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకుడు రాజేందర్, పద్మశాలి సం ఘం నాయకుడు గుండేటి శంకర్, వడ్డెర సం ఘం నాయకులు బొంత ముత్తయ్య, పెయింటర్ యూనియన్ నాయకులు టి. భూమన్న, భవన నిర్మాణ సంఘం నాయకుడు జి. కిషన్, రైతు సంఘ నాయకుడు జన్నెపల్లి రాజన్న, రాజమౌళి, కేవీపీఎస్ జిల్లా నాయకుడు బి. రవి, మోచి సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కోశాధి కారి రాములు పాల్గొన్నారు.



టీమాస్ సదస్సులో మాట్లాడుతున్న జిల్లా సభ్యుడు

## విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ

**నందిపేట,డిసెంబరు31:** మండలంలోని చింరాజ్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మ ల్లారం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాలకు చెందిన విద్యార్థులకు ఆదివారం సాయి హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీ యులు సాయికుమార్ వర్ధంతి సందర్భంగా రూ.20వేలు విలువ చేసే ఆట వస్తువులను ఉచి తంగా అంద జే శారు. షూ, టై బెల్ట్‌తో సహ కార్యం బోర్డులను స్థానిక సర్పంచ్ రాజేండ్ల దివ్య, మండల విద్యాధి కారి లింగన్న విద్యార్థులకు పంపిణి చేశారు. సాయి హెల్పింగ్ ఫౌండేషన్ తరపున ప్రతీ సంవ త్సరం విద్యార్థులకు ఆట వస్తువులు ఉచితంగా పంపిణీ క్రీడలో మంచి నైపుణ్యాని సాధించాలని వారుకోరారు. ఈకార్యక్రమంలో మండల పీఆర్టీ యూ అధ్యక్షుడు కిషన్, కార్యదర్శి ఐల భూషణ్, మాజీ సర్పంచ్ విద్యా సాగర్, ఫౌండేషన్ సభ్యు లు, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

**మాక్లూర్ డిసెంబరు31:** మండలకేంద్రంలోని మాక్లూర్, మాధాపూర్, కృష్ణనగర్ గ్రామాలలో ఆదివారం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు మండల పశువైద్య అధికారి డాక్టర్ హన్మంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పద్మావతి, గంగారాం, శ్రీనివాస్, రాజేందర్, మనోహర్, రవిగౌడ్, కొండయ్య, బేగ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు నచ్చే.. మెచ్చే విధంగా రాష్ట్ర పోలీసింగ్

● డీజీపీ మహేందర్‌రెడ్డి



డీపీవో భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న డీజీపీ



సిటిజన్ ఫీడ్‌బ్యాక్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న డీజీపీ

**కామారెడ్డి, డిసెంబరు31, (ఆంధ్రజ్యోతి):** ప్రజలకు నచ్చే విధంగా.. మెచ్చే విధంగా రాష్ట్ర పోలీసు శాఖ పని చేస్తుందని నూతన సంవత్సరంలో రాష్ట్ర పోలీసు శాఖలో కొత్త సంస్కరణలతో ప్రజలకు మరింత సేవలు అందిస్తామని డీజీపీ మహేందర్‌రెడ్డి పెర్కొన్నారు. శాంతిభద్రతలకు నిలయంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని హైద్రాబాద్ పోలీసు కమిషనరేట్‌లో అమలువతున్న సంస్కరణలను ఇకపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల పోలీసు శాఖలో అమలు చేస్తామని డీజీపీ తెలిపారు. కామారెడ్డి జిల్లాలో డీజీపీ మహేందర్ రెడ్డి, హైద్రాబాద్ రెంజ్ ఐజీ స్టీఫెన్ రవీందర్ ఆదివారం పర్యాటించారు. ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చేరుకోన్నారు. నగర శివారుల్లో నూతనంగా నిర్మిస్తున్న జిల్లా పోలీసు శాఖ భవన నిర్మాణ పనులను డీజీపీ పరిశీలించారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా కామారెడ్డి జిల్లాలో డీపీవో భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే కామారెడ్డి డీపీవో భవనాన్ని ప్రారంభిస్తామని డీజీపీ జిల్లా పోలీసు అధికారులకు తెలిపారు. అనంతరం తాత్కాలిక డీపీవో కార్యాలయానికి చేరుకొని కార్యాలయంలోని సిటిజన్ ఫీడ్‌బ్యాక్ సెంటర్‌ను ప్రారంభించారు. జిల్లా పోలీసు అధికారులతో డీజీపీ సుమారు గంట పాటు సమీక్షించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా శాంతిభద్రతలకే మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎలాంటి విగాతం కలగకుండా నేరాలను తగ్గించేందుకై పోలీసు అధికారులకు, సిబ్బందికి దిశా దశా నిర్ధేశం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే పోలీసు శాఖలోని తనతోపాటు ఉన్నతాదికారులందరూ జిల్లాల పర్యాటన చేపట్డం జరుగుతుందన్నారు. హైదరాబాద్ మహానగరంలో గత 3 సంవత్సరాల నుంచి పోలీసు శాఖలో నూతన సంస్కరణాలను ప్రవేశపెడుతుండడంతో 40 శాతం మేరకు నేరాలు తగ్గాయన్నారు. హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల పోలీసు శాఖలో నూతన సంవత్సరం నుంచి కొత్త సంస్కరణలను అమలు చేస్తామన్నారు. తెలంగాణ పోలీసు సేవలు నాణ్యమైనవిగా, ప్రజలకు చేరువయ్యే విధంగా పని చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పర్యవేక్షణకై రాష్ట్ర పోలీసు శాఖ కంకణం కట్టుకుందన్నారు. దేశంలోనే రాష్ట్రం శాంతిభద్రతలకు నిలయంగా మారుతున్నందున ప్రపంచంలోని పారిశ్రామిక వెత్తలు హైదరాబాద్‌లో ఇన్వేస్ట్‌మెంట్ చేయడానికి ముందుకు వస్తున్నారన్నారు. రాష్ట్రంలో నేరాల శాతం తగ్గడానికి పోలీసు శాఖలోని అధికారులు, సిబ్బంది అందరూ సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. కామారెడ్డి జిల్లా పోలీసు శాఖలోనూ అధికారులు కొత్త సంస్కరణాలను ప్రవేశపెడుతూ నేరాలను తగ్గించడంలో సఫలికృతం అయ్యారన్నారు. శాంతి భద్రతల పర్యావేక్షణలతో కేవలం పోలీసు శాఖనే కాకుండా ఇతర శాఖల సహకారం కూడా ఎంతో అవసరం అన్నారు. ప్రజల జీవన విధానంలోనూ మార్పులు తీసుకువచ్చేలా పోలీసులు పని చేయాలని డీజీపీ సూచించారు. కామారెడ్డి జిల్లాలో పోలీసు శాఖ పనితీరు చాలా బాగుందని శాంతిభద్రతల పర్యవేక్షణలోనే కాకుండా నేరాల అదుపులోనూ, క్రమ శిక్షణలోనూ రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉన్నారంటూ జిల్లా పోలీసు శాఖ అధికారులకు, సిబ్బందికి పోలీసు బాస్ కితాబ్ ఇచ్చారు. ఇదే ఉత్సాహంతో పోలీసు అధికారులు, సిబ్బంది నూతన సంవత్సరంలోనూ చురుకుగా పని చేయాలని డీజీపీ సూచించారు. కార్యక్రమంలో ఎస్పీ శ్వేతారెడ్డి, డీఎస్పీలు ప్రసన్నరాణి, నర్సింహరావు, సీఐలు శ్రీధర్‌కుమార్, సర్ధార్ సింగ్, భిక్షపతి, కోటేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రావు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా ఉత్తమ పోలీసులకు పతకాలు

● 11 మందిని వరించిన సేవా పతకాలు

**కామారెడ్డి, డిసెంబరు31, ఆంధ్రజ్యోతి:** నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల్లోని పోలీసు, అగ్నిమాపక శాఖతో పాటు వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం పతకాలను కేటాయించింది. నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు, అగ్నిమాపక, ఇంటలీజెన్స్, ఏసీబీ తదితర విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి మహోన్నత సేవా పతకం, సూర్యా పతకం, ఉత్తమ సేవా పతకం, సేవా పతకాలను ప్రకటిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన 11 మంది పోలీసు, అగ్నిమాపకశాఖ అధికారులు, సిబ్బందికి సేవా పతకాలు వరించాయి. నిజామాబాద్ జిల్లాలో సేవా పతకం వరించిన వారిలో పోలీసుశాఖ నుంచి టీ.సురేష్‌కుమార్(ఏఆర్‌ఎస్సై), తాజిద్ హైమద్(ఏఆర్‌ఎస్సై), ఆర్.నర్సింలు(ఏఆర్‌ఎస్సై), ఎస్.గట్టయ్య(ఏఆర్ ఎస్సై), గౌరం సురేష్(ఏసీబీ కానిస్టేబుల్), అగ్నిమాపకశాఖ నుంచి కే.విఠల్(లీడింగ్ ఫైర్ మెన్), ఏ.గంగారాం(ఫైర్‌మెన్ ఆర్మూర్)లు ఎంపికయ్యారు. కామారెడ్డి జిల్లా నుంచి సేవా పతకానికి పోలీసు శాఖ నుంచి జి.పెంటయ్య(ఎస్సై భిక్కనూరు), ఎన్.కిష్టయ్య(ఏఎస్సై ఎల్లారెడ్డి), అగ్నిమాపకశాఖ నుంచి జి.జంగయ్య(ఫైర్‌మెన్ బాన్సువాడ), జి.మధుసుధన్(డ్రైవర్ అపరేషన్, కామారెడ్డి)లు పతకాలకు ఎంపికయ్యారు. వీరందరికి జరగబోయే రాష్ట్రస్థాయి కార్యక్రమాల్లో రాష్ట్ర సీఎం చేతుల మీదుగా పతకాలను అందుకో నున్నారు.

# నిజాంసాగర్ కాలువలో పడి వ్యక్తిమృతి



అరవింద్‌రెడ్డి మృతదేహం

**వర్ని, డిసెంబరు 31:** నిజామాబాద్ జిల్లా వర్ని మండలం మోస్రా గ్రామానికి చెందిన చామకూర అరవింద్‌రెడ్డి (37)అనే వ్యక్తి నిజాంసాగర్ కాలువలో గల్లంతై మృతి చెందినట్లు ఏఎస్ఐ రజాక్ తెలిపారు. మృతుడు అరవింద్‌రెడ్డి శనివారం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అరవింద్‌రెడ్డి ఆచూకీ కోసం వెతకగా చింతకుంట సమీపంలో ద్విచక్ర వాహనం లభించిందని అరవింద్‌రెడ్డి కోసం గాలింపు చర్యలు చేపట్టగా అలీసాగర్ డ్యామ్‌లో ఆయన మృతదేహం లభ్యమైనట్లు ఏఎస్ఐ తెలిపారు. మృతుడి మేనమామ రామకృష్ణరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలున్నట్లు ఏఎస్ఐ వివరించారు.

# నవీపేటలో బాలిక అదృశ్యం



నిఖితరాణి (ఫైల్)

**నవీపేట, డిసెంబరు 31:** నిజామాబాద్ జిల్లా నవీపేట మండల కేంద్రంలోని సుభాష్‌నగర్‌కు చెందిన కాశం నిఖితరాణి అనే పదిహేను సంవత్సరాల బాలిక శనివారం నుంచి కనిపించడం లేదని ఎస్ఐ నరేష్ తెలిపారు. నవీపేటలోని జడ్పీ హెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో పదో తరగతి చదువుతున్న నిఖితరాణి ఉదయం పాఠశాలకు వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిందని సాయంత్రం వరకు ఆమె ఇంటికి రాలేదని అన్నారు. ఆమె ఆచూకీ విషయమై బంధువులు ఇళ్లలో వెతికినప్పటికీ సమాచారం లభించలేదని ఆదివారం బాలిక తండ్రి మట్టపల్లి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# విద్యార్థిని ఆత్మహత్య

**మాక్లూర్ డిసెంబరు31:** నిజామాబాద్ జిల్లా మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొట్టుముక్కల గ్రామానికి చెందిన మమత (18) అనే విద్యార్థిని ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ రామునాయుడు తెలిపారు. మృతురాలు మమతకు గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడేదని అట్టి బాదను భరించలేక ఇంట్లో ఎవరులేని సమయంలో ఆదివారం మధ్యాహ్నం ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలి తండ్రి నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

# బెలూన్ ఫ్లైట్స్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీపీ

**ఖిల్లా, డిసెంబరు31:** హైదరాబాద్‌లో జరుగుతున్న బెలూన్ల ఫ్లైట్స్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసు నిజామాబాద్ కమిషనర్ కార్తికేయ తెలిపారు. ఇండియన్ స్పేస్ రిసర్చ్ ఆధ్వర్యంలో గాలిలో తేలే బెలూన్ ఫ్లైట్స్ వాడకంపై శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నందున హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాల్లో దిగే అవకాశాలున్నాయన్నారు.టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ ఆఫ్ రిసర్చ్ ఆధ్వర్యంలో నవంబర్ 15నుంచి హైదరాబాద్‌లో ప్రారంభమైన ఈ శిక్షణ తరగతులు 2018 ఏప్రిల్30 వరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలో జరుగుతాయని అన్నారు.ప్రతీ రోజు బెలూన్ ఫ్లైట్స్ ఉదయం 6.30గంటలకు లేదా రాత్రి 8.గంటల సమయంలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ బెలూన్ ఫ్లైట్స్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించిన అనంతరం గాలిలో 30నుంచి 40కీలో.మీటర్ల ఎత్తు వరకు ఎగురుతాయన్నారు. బెలూన్లు 200నుంచి 350కీలో మీటర్ల వరకు ప్రయాణించే అవకాశం ఉందన్నారు. ఈ బెలూన్లకు 20నుంచి 40 మీటర్ల తాళ్లు ఉంటాయని అన్నారు. ఇవి భూమి మీదకు దిగే సమయంలో నెమ్మదిగా దిగుతాయన్నారు. ప్రజలు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధానంగా ఈ ప్యారాచ్యూట్‌లు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లోని మైదాన ప్రాంతాల్లో దిగే అవకాశం ఉందన్నారు. బెలూన్లు దిగిన సమాచారాన్ని దగ్గరలోని పోలీసు స్టేషన్, పోస్ట్ ఆఫీస్, లేదా జిల్లా స్థాయి అధికారులకు తెలియజేయాలన్నారు.

# షీ టీం డిసెంబరు సమాచారం వెల్లడించిన సీపీ

**ఖిల్లా, డిసెంబరు31:** పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆర్మూర్, బోధన్, నిజామాబాద్‌లలో షీటిం నెల మొత్తంలో చేసిన కేసుల వివరాలను పోలీసు కమిషనర్ కార్తికేయ వెల్లడించారు. పోలీసు కమిషనరేట్ వ్యాప్తంగా మొత్తం ఆరు షీ టీంలను ఏర్పాటు చేసి అట్టి ఆరు షీ టీంలకు ఇన్‌చార్జిగా ఒక ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిని నియమించామన్నారు. అదేవిధంగా ఒక షీటింలో ఒక ఎస్ఐ స్థాయి అధికారి, ఇద్దరు మహిళా కానిస్టేబుల్స్, ఇద్దరు కానిస్టేబుల్స్ కలిసి పనిచేస్తున్నట్లు సీపీ తెలిపారు. వీరు ప్రధానంగా స్త్రీలపై వేదింపులు అధికంగా ఉండేప్రాంతాలను ఎన్నుకుని సాధారణ ప్రజలలో కలిసిపోయి అటువంటి వారిపై నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. నిఘా కెమెరాల ద్వారా ఆకతాయిల వేదింపులను రికార్డుచేసి నేర స్వభావాన్ని బట్టి నేరస్తులకు కౌన్సెలింగ్ నిర్వహించుట లేదా వారిపై కేసు నమోదు చేయుట జరుగుతుందన్నారు. డిసెంబర్ 1 నుంచి 31వ తేదీ వరకు షీ టీం ద్వారా పట్టుబడిన కేసుల వివరాలు, సంఘటనలు నిజామాబాద్-5, ఆర్మూర్-06, బోధన్-01, మొత్తం 12 కేసులు. మొత్తం పట్టుబడిన వారు నిజామాబాద్-09, ఆర్మూర్-14, బోధన్-01 మొత్తం 24. పెట్టికేసులు నిజామాబాద్-05, ఆర్మూర్-0, బోధన్-0 మొత్తం 05. ఎఫ్ఐఆర్ నమోదు ఏమీలేవు. కౌన్సెలింగ్ చేయబడిన వారు నిజామాబాద్-04, ఆర్మూర్-14, బోధన్-01, మొత్తం 19. మహిళలను ఎవరైనా ఆకతాయిలు వేదింపులకు గురిచేస్తే రక్షణకోసం వాట్సాప్ నెంబర్ 9490618029 కోసం మెసేజ్, లేదా డయల్ 100కి సమాచారం అందించాలని సీపి కార్తికేయ తెలిపారు. అదే విధంగా కళాశాలల్లో విద్యార్థులు వేధింపులకు గురిచేస్తే తమకు తెలపాలని ఆయన సూచించారు.

# అక్రమంగా తరలిస్తున్న కిరోసిన్ పట్టివేత



పోలీసులు స్వాధీన పర్చుకున్న కిరోసిన్

**బోధన్, డిసెంబర్ 31:** నిజామాబాద్ జిల్లా బోధన్‌కు మహారాష్ట్ర నుంచి అక్రమంగా తీసుకువస్తున్న కి రోసిన్‌ను ఆదివారం బోధన్ పోలీసులు పట్టుకున్నారు. బిలోలి నుంచి ప్రత్యేక వాహనంలో సుమారు 2వేల లీటర్ల అక్రమ కిరోసిన్ బోధన్‌కు తరలి వస్తుండగా పట్టణ శివారులోని నాగన్‌పల్లి వంతెన వద్ద పట్టణ ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు నేతృత్వంలో దాడిచేసి కిరోసిన్‌ను పట్టుకున్నారు. కిరోసిన్ విలువ సుమారు 80 వేల రూపాయలు ఉంటుందని పోలీసులు తెలిపారు. కిరోసిన్‌ను సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించి కేసులు నమోదు చేశామన్నారు. ఈ దాడిలో సివిల్ సప్లయ్ డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ వసంత, పోలీస్ సిబ్బంది ఎజాస్, వంశీ తదితరులు ఉన్నారు.

# ఒకే ఈతలో రెండు దూడలకు జన్మనిచ్చిన ఆవు

**రుద్రూరు, డిసెంబర్ 31:** నిజామాబాద్ జిల్లా రుద్రూరు మండల కేంద్రంలోని ప్రవీణ్‌కు చెందిన ఆవు ఆదివారం రెండు దూడలకు జన్మనిచ్చింది. ఆవుకు ఇలా రెండు దూడలు జన్మించడం చాలా అరుదు. ఈ ఆవు ఒక మగ దూడను, ఆడ దూడను జన్మనిచ్చింది. ఈ రెండు కూడా సురక్షితంగానే ఉన్నాయి. ఈ ఆవు దూడలను చూసేందుకు స్థానికులు, ప్రజలు ఆసక్తి కనబర్చారు.



జన్మనిచ్చిన ఆవు, దూడలతో రైతు ప్రవీణ్

# దినఫలాలు

**అదృష్టసంఖ్యలు: 1, 2, 3**



**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



**మిథునరాశి: (మే21-జూన్21):** నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.



**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.



**సింహరాశి: (జూలై24-ఆగస్ట్23):** వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.



**కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23):** వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.




**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.



**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.



**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.



**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.



**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.



**మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20):** భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

# వసతిగృహ విద్యార్థుల ఆవేదన

▸▸ చలికి, చన్నీటికి వణికిపోతున్నామంటూ కామారెడ్డి జిల్లాలోని వసతి గృహ విద్యార్థుల రోదన



కిటికీలకు తలుపులు లేని కామారెడ్డి ఎస్సీ వసతిగృహం



ఇంటినుంచి తెచ్చుకున్న రగ్గులు కప్పుకున్న ఎస్సీ వసతిగృహ విద్యార్థులు

**కామారెడ్డి, డిసెంబరు 31:** జిల్లాలో చలిపులి పంజా విసురుతోంది. రోజురోజుకూ కనిష్ట ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. 7.6 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదవుతుండడం జనజీవనంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అన్ని వసతులున్న ఇళ్లు, భవనాల్లో ఉన్నవారే చలి తీవ్రత భరించలేకపోతున్నారు. గది తలుపులు మూసుకుని, రెండు, మూడు దుప్పట్లు కప్పుకున్నా వణుకు తగ్గడం లేదు. అలాంటిది చలి తీవ్రత బాగా ఉన్న తరుణంలో సరైన వసతులు లేని భవనాలు, చాలీచాలని పలుచని దుప్పట్లు కప్పుకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం జిల్లాలోని సంక్షేమ వసతిగృహ విద్యార్థులు ఇలాంటి ఇబ్బందికర పరిస్థితులనే ఎదుర్కొంటున్నారు. జిల్లాలోని 22 మండలాల పరిధిలో బాల, బాలికలకు సాంఘిక సంక్షేమ వసతిగృహాలు 24, గిరిజన సంక్షేమ వసతి గృహాలు 8, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలు 20 ఉన్నాయి. వీటన్నింటిలో కలిసి 3,600ల మంది వి ద్యార్థినీ, విద్యార్థులున్నారు. వసతి సదుపాయాల్లేక వీరు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో విద్యార్థులకు ఇక్కట్లు మరింత పెరిగాయి. విద్యార్థులు నిద్రించే గదులకు తలుపులు, కిటికీలు సరిగ్గా లేకపోగా, ప్రభుత్వం ఆయా సంక్షేమ శాఖల ద్వారా పంపిణీ చేసిన దుప్పట్లు పలుచగా, కురచగానుండడంతో రాత్రివేళ చలి తీవ్రతను భరించలేక గజగజ వణికిపోతున్నారు. చాలామంది విద్యార్థులు చలి తీవ్రత భరించలేక ఇళ్లనుంచి దుప్పట్లు తెచ్చుకున్నా కనిష్ట ఉష్ణోగ్రతలతో చలి ప్రభావం చాలా అధికంగా ఉండటం, తలుపులు, కిటికీలు సరిగ్గా లేక గదులు శీతలంగా మారుతుండడంతో ఇబ్బంది పడుతున్నారు. ఇక ఉదయం పూట చన్నీటితోనే స్నానం చేయాల్సిన పరిస్థితి ఉండటంతో వారు పడుతున్న ఇబ్బంది చెప్పనలవి కాదు. ఎనిమిది గంటల్లోగా స్నానాలు చేయాల్సిన పరిస్థితి ఉండగా, అప్పటివరకు వాతావరణం చాలా చల్లగా ఉండడం, ట్యాంకుల నుంచి వచ్చే నీరు మరింత చల్లగా ఉంటుండడంతో స్నానం చేసేందుకు వసతిగృహ విద్యార్థులు జంకుతున్నారు. జిల్లా కేంద్రంలోని వివిధ వసతిగృహాలను ఆంధ్రజ్యోతి సందర్శించగా, చలి తీవ్రతతో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను విద్యార్థులు ఏకరువు పెట్టారు. రాత్రివేళ భరించలేని చలి ఉదయం చన్నీటి స్నానంతో చచ్చిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి ఎస్సీ బాలుర వసతి గృహంలో గదులు, కిటికీలకు తలుపులు సరిగ్గా లేవు. దీంతో దుప్పట్లున్నా విద్యార్థులు గజగజ వణికిపోతున్నారు. స్నానాలకు వేడినీటి సదు పాయం లేదు. విద్యార్థులు ప్రతీరోజు వసతిగృహం ఆవరణలోని మినీ ట్యాంకువద్ద స్నానాలు చేస్తారు. ఉదయం స్నానాలు చేసే సమయంలో నీరు చల్లగా ఉంటుండడంతో ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. ఈ వసతిగృహ విద్యార్థులు చలి తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు ఉదయం, రాత్రిపూట చలిమంటలు వేసుకుంటున్నారు. ఎస్టీ బాలుర వసతి గృహ విద్యార్థుల పరిస్థితీ ఇలాగే ఉంది. జిల్లా కేంద్రం లోనే కాకుండా మండల కేంద్రాల్లోని వసతి గృహాల పరిస్థితీ ఇదే విధంగా ఉందని ఆయా వసతిగృహ విద్యార్థులు వాపోతున్నారు. రామారెడ్డి మండలం ఉప్పల్‌వాయి ఎస్సీ బాలుర వసతిగృహంలో గదుల తలుపులు, కిటికీలు ధ్వంసమయ్యాయి. దీంతో చల్లనిగాలి లోపలికి వస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయా గదుల్లోని విద్యార్థులు చలి తీవ్రత భరించలేక తలుపులు, కిటికీలు బాగున్న గదుల్లోకి వెళ్లి పడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. వారికిచ్చిన దుప్పట్లు పలుచగా, కురచగా ఉడడంతో ఇళ్ల నుంచి తెచ్చుకుని వాటినీ, వీటినీ జోడించి కప్పుకుంటున్నారు. చల్లటి నీటితో స్నానం చేస్తుండడంతో జలుబు, దగ్గ వంటి సమస్యలు ఎదుర్కొంటున్నామని ఆయా వసతిగృహాల విద్యార్థులు ఆవేదనతో తెలిపారు. తాడ్వాయి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతిగృహం విద్యార్థులు చలి తీవ్రత అధికంగా ఉండడంతో ఇబ్బంది పడుతున్నామంటున్నారు. చన్నీటి స్నానం చేయడం చాలా ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు జిల్లాలోని పలు వసతిగృహాల్లో ఉండే విద్యార్థులు నిత్యం ఎదుర్కొంటున్నారు.

# నూతన సంవత్సరానికి ఘన స్వాగతం

▸▸ అర్ధరాత్రి వరకు ఆట, పాటలతో పాత సంవత్సరానికి వీడ్కోలు ▸▸ ఆఫర్లతో ఆకట్టుకున్న రెస్టారెంట్లు, హోటళ్లు

▸▸ కిక్కిరిసిన బేకరీలు, స్వీట్, చికెన్, మటన్ షాపులు

**నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 31:** యువత కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికింది. 2017 సంవత్సరానికి ఆట పాటలతో వీడ్కోలు పలుకుతూ, 2018 సంవత్సరానికి కొత్త ఆశలతో వెల్‌కమ్ చెప్పారు. అర్ధరాత్రికి ముందునుంచే ప్రారంభమైన సంబురాలు కొత్త సంవత్సరం వేకువజాము వరకు సాగాయి. ఇంటి డాబాలు మొదలు హోటల్స్, కాలేజీల్లో యువత స్నేహితులతో కలిసి సంబురాలు చేసు కున్నారు. అర్ధరాత్రి పన్నెండు గంటలు కాగానే రోడ్లపై తిరిగే వారందరికీ శుభాకాంక్షలు చెప్పుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. యువకులు బైక్‌లపై ర్యాలీగా వెళుతూ హ్యాపీ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కేరింతలు కొడుతూ వేడుకలు జరుపుకున్నారు. ఇదిలావుండగా, ఆకర్షణీయమైన ఆఫర్లతో నగరవాసులకు కొత్త సంవత్సరపు కానుకగా కొన్ని హోటళ్లు ప్రత్యేకంగా నిలిచాయి.

## కిక్కిరిసిన బేకరీలు, స్వీట్, చికెన్ షాపులు..

కొత్త సంవత్సరం సందర్భంగా నగరంలోని బేకరీలు, స్వీటుషాపులు ప్రజలతో కిక్కిరిసిపోయాయి. ఆదివారం కావడంతో డిసెంబరు 31కి మరింత క్రేజ్ వచ్చింది. దీనికి తోడు ప్రభుత్వం సోమవారం సెలవుదినం ప్రకటించడంతో అర్ధరాత్రి వరకు వేడుకలు సాగడంతో వ్యాపార సముదాయాలు తెరిచే ఉంచారు. కిలో కేక్ ధరలు సైతం భారీగా తగ్గించారు. మామూలు కేక్ ధరలు రూ.100 నుంచి 120, 130 ఉండగా, కూల్ కేక్ ధరలు రూ.300 నుంచి 400 వరకు ఉన్నాయి. కొత్త సంవత్సరం సందర్భంగా ఇళ్లలో కేక్‌లు కట్ చేసేందుకు ప్రజలు ఉత్సాహం చూపడంతో బేకరీలన్నీ ప్రజలతో సందడిగా మారాయి. కొత్త సంవత్సరానికి తీపితో స్వాగతం పలకాలని ప్రజలు స్వీట్లు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడంతో నగరంలోని స్వీటు షాపులన్నీ కిక్కిరిసిపోయాయి. చికెన్ అమ్మకాలు, మటన్ అమ్మకాలు కూడా ఈసారి భారీగా పెరిగాయి.

## ప్రత్యేకమైన ఆఫర్లు..

కొత్త సంవత్సరం సందర్భంగా పలు హోటళ్లు నగర ప్రజలను ఆకర్షణీయమైన ఆఫర్లతో ఆకట్టుకున్నాయి. కొన్ని హోటళ్లలో కొన్ని రకాల ఐటమ్స్ కొనుగోలు చేస్తే థమ్సప్ బాటిల్స్, ఫ్యామిలీ ప్యాక్స్ తక్కువ ధరలకు అందించారు. మద్యం దుకాణాలు మందుబాబులతో కిక్కిరిసాయి.

# రక్త సంబంధాలు



Panditi
Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

## ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాల జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.

తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి -వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెపుతున్న వ్యక్తి పురుషుడు అయినప్పుడు సోదరి కొడుకు - మేనల్లుడు
సోదరి కూతురు - మేనకోడలు
చెపుతున్న వ్యక్తి సోదరుడి కుమారుడు - మేనల్లుడు
స్త్రీ అయినప్పుడు సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

## మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్‌డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

**1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు" అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?**

ఎ) తండ్రి  బి) కుమారుడు
సి) సోదరుడు  డి) ఎవరూకాదు

సమాధానం : (బి)

**వివరణ :** ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెపుతున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

**2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు" అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?**

ఎ) సోదరుడు  బి) మేనల్లుడు
సి) కుమారుడు  డి) కజిన్

సమాధానం : (డి)

**వివరణ :** అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్ నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

**3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు" అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?**

ఎ) మేనల్లుడు  బి) మనవడు
సి) సోదరుడు  డి) కుమారుడు

సమాధానం : (ఎ)

**వివరణ :** అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెపుతున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్‌కు తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవుతాడు.

**4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త" అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?**

ఎ) మేనమామ  బి) మామయ్య
సి) మేనల్లుడు  డి) బావ

సమాధానం : (బి)

**వివరణ :** అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవుతాడు.

**5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త" అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?**

ఎ) సోదరుడు  బి) మేనల్లుడు
సి) కుమారుడు  డి) అల్లుడు

సమాధానం : (సి)

**వివరణ:** అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు" అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త" అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ 'కుమారుడు' అవుతాడు.

## రీజనింగ్

**6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. "అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు". అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?**

ఎ) సోదరుడు  బి) మేనల్లుడు
సి) బావ  డి) కుమారుడు

సమాధానం : (ఎ)

**వివరణ :** అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

**7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, "ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు" అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?**

ఎ) మేనకోడలు  బి) సోదరి
సి) భార్య  డి) కుమార్తె

సమాధానం : (సి)

**వివరణ :** ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ నా అంటే చెపుతున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే. కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

**8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు, "ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య" అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?**

ఎ) మేనమామ  బి) తాతగారు
సి) భర్త  డి) మామగారు

సమాధానం : (డి)

**వివరణ:** ఆమె అంటే మహిళ. నా అంటే చెపుతున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య.
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కి కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది. ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

**9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, " అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు" అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?**

ఎ) కుమారుడు  (బి) మేనల్లుడు
సి) అల్లుడు  డి) మనుమడు

సమాధానం : (బి)

**వివరణ:** అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

# Define population and community

CHAPTER-13

**ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES**

## VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**

**Ans.** Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**

**Ans.** Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**

**Ans.** Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**

**Ans.** Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**

**Ans.** Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**

**Ans.** Population : It is a group of similar individuals belonging to the same species found in an area.

Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**

**Ans.** 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.

2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**

**Ans.** In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

## SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**

**Ans.** Plant growing in water or in very wet conditions are called hydrophytes.

Hydrophytes are 5 types based on the way of developing in water.

1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.

2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.

3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia

4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria

5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**

**Ans.** Morphological adaptations in hydrophytes :

1) Roots may be absent or poorty developed.

2) In some plants submerged leaves compensate for roots.

3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots

**Jr. Inter Botany**

are well developed with distinct root caps.

4) In some plants, root caps are replaced by root pockets.

5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.

6) Stem is long, slender and flexible.

7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.

8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**

**Ans.** Anatomical Adaptations :

1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.

2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.

3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.

4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).

5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.

6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.

7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.



**Y.Somaprasad Reddy**
Senior Faculty

4. **Write a brief account on classification of xerophytes.**

**Ans.** Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes. Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.

1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus

2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.

Eg : (a) Root succulents - Asparagus;

(b) Stem succulents - Opuntia;

(c) Leaf succulents - Bryophyllum, Aloe

3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**

**Ans.** Morphological adaptations in xerophytes :

1) Roots are long with extensive branching spread over wide areas.

2) Root hairs and root caps are very well developed.

3) Stems are usually covered by hairs and or waxy coatings.

4) Stems are stunted, woody, hard and covered with thick bark.

5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**

**Ans.** Anatomical adaptations :

1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.

2) Epidermal cells are thick walled and may have silica crystals.

3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.

4) Leaves and stem of Calotropis consists of waxy coating.

5) Stomata are generally confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.

6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.

7) Mechanical tissues are very well developed.

8) Vascular tissues are very well developed.

## Scholarship Alert

### Lok Sabha Research Fellowships 2018-19

**Category:** National

**Description:** To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.

**Eligibility:** The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.

**Prizes & Rewards:**INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.

**Last Date to Apply:** January 10, 2018

**Application:** Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.

**Short Source URL:** http://www.b4s.in/AJ/LSR3

### Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

**Category:** National

**Description:** Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.

**Eligibility:** Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.

**Prizes & Rewards:** Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.

**Last Date to Apply:** January 15, 2018

**Application:** Application can be submitted online.

**Short Source URL:** http://www.b4s.in/AJ/VTM1

### Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



**Category:** National

**Description:** Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.

**Eligibility:** Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.

**Prizes & Rewards:** Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.

**Last Date to Apply:** January 15, 2018

**Application:** Applications can be made online only.

**Short Source URL:** http://www.b4s.in/AJ/HAS3

**Courtesy:** www.buddy4study.com

# బాల్కొండ



## నిమ్స్‌లో బాధిత కుటుంబానికి సునీల్‌రెడ్డి ఆర్థిక సాయం

**బాల్కొండ,డిసెంబర్ 31:** హైదరాబాద్ నిమ్స్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మెండోరా మండలం పోచంపాడ్ గ్రామానికి చెందిన టేల రమేష్‌ను ఆదివారం టీఆర్ఎస్ నేత, ఆరెంజ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. తీవ్ర అనారోగ్య సమస్యతో బాధ పడుతున్న రమేష్‌ను ఆయన కుమారుడి స్నేహితులు నిమ్స్‌లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. కుమారుడు గల్ఫ్ దేశంలో ఉండడంతో స్నేహితుల ద్వారా చికిత్స పొందుతున్న రమేష్‌ను సునీల్‌రెడ్డి పరామర్శించి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంతగా ఉంటానని హామీ ఇచ్చి ఆర్థిక సాయం అందించారు.

## మండల పరిషత్ కార్యాలయంలో టీఆర్ఎస్ సమావేశాలా?

**బాల్కొండ,డిసెంబర్ 31:** అధికార పార్టీ నాయకులు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశాలు నిర్వహించడమా అని వన్నెల్(బి) ఎంపీటీసీ గాదెపల్లి రాజు ఆదివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. అధికార పార్టీ ఇసుక రవాణా చేస్తూ నియోజకవర్గాన్ని ఎడారిగే మారుస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు రాజారాం యాదవ్ చేసిన వాక్యలను ఖండించేందుకు మండల పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశాలు నిర్వహించడం సరైంది కాదని అన్నారు. తరుచూ టీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార దుర్వినియోగంకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో అనేక సార్లు సమావేశాల నిర్వహణపై అధికారుల దృష్టికి తీసుకెళ్ళామని, ఇక నైనా టీఆర్ఎస్ నాయకులు మండల పరిషత్ కార్యాలయంలో ప్రెస్ మీట్‌లు నిర్వహించి, ప్రతిపక్షాల ఆగ్రహానికి గురి కాకుండా ఆదర్శంగా ఉండాలని పేర్కొన్నారు.

## కమ్మర్‌పల్లిలో సునీల్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**కమ్మర్‌పల్లి,డిసెంబర్ 31:**: జిల్లా టీఆర్ఎస్( తెలంగాణ జాగృతి) నాయకుడు ముత్యాల సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల తెలంగాణ జాగృతి నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మంజూనాథ అటో స్టాండ్ వద్ద మండల నాయకులు పాలెపు నర్సయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారయ్య, సన్ని, అవినాష్, రాజ్ కుమార్, జేసీబి గణేష్,శ్యామ్. క్రాంతి, ఎం అనీల్, ఎస్ నాగరాజ్, చింత హన్మంతు తధితరలు పాల్గొన్నారు.

### బాల్కొండలో..

**బాల్కొండ,డిసెంబర్ 31:** తెలంగాణ జాగృతి జిల్లా మాజీ అధ్యక్షుడు, టిఆర్ఎస్ నేత, ఆరెంజ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ రెడ్డి జన్మదిన వేడుకలు బాల్కొండ, ముప్కాల్ మండల వివిధ గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బాల్కొండ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులతో కలిసి సునీల్ యువసేన నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కిసాన్ నగర్ నచికేత ఆనాథ ఆశ్రమంలో సునీల్‌రెడ్డి మాస్కులను ధరించి పిల్లలతో కేక్ కట్ చేయించారు. ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామంలో యువ సేన నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనిస్, సవీన్, శ్రీనివాస్, రాజేశ్వర్, విక్కీ, ద్యాగ శేఖర్, లక్ష్మణ్ యాదవ్, నచికేత ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్,సునీల్ యువసేన నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ స్థాయి కబడ్డీలో ముప్కాల్‌కు ప్రథమ స్థానం

**బాల్కొండ,డిసెంబర్ 31:** తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన పార్లమెంట్ స్థాయి కబడ్డీ టోర్నీలో ముప్కాల్ మండల జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ఇరు జట్లతో హోరా హోరీగా ఫైనల్ మ్యాచ్‌లో నిజామాబాద్ జట్టుపై గెలుపొందింది. శనివారం రాత్రి టోర్నీ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజీ రెడ్డి గోవర్ధన్, నగర మేయర్ ఆకుల సుజాత గెలుపొందిన జట్టుకు నగదు, మెమొంటోను అందజేశారు. ప్రథమ జట్టుకు రూ. 25 వేలు, రెండో స్థానంలో నిలిచిన నిజామాబాద్ జట్టుకు రూ. 15 వేలు, వేల్పూర్ మూడో స్థానం, నిజామాబాద్ జట్టు నాలుగో స్థానంలో నిలిచాయి. పార్ల మెంట్ స్థాయి కబడ్డీ పోటీల్లో గెలుపొందిన ముప్కాల్ క్రీడాకారులను బాజిరెడ్డి గోవర్ధన్ అభినందించారు. గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయిలో పాల్గొని ప్రథమ స్థానం సాధించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు, టీం మేనేజర్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ అద్యక్షుడు నర్సయ్య, బేల్దార్ ముత్తెన్న, గణేష్, మోహన్ శర్మ, సాగర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## 'సుక అక్రమ రవాణాపై బహిరంగా చర్చకు మేం సిద్ధం'

**ఏర్గట్ల: డిసెంబర్ 31:** నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని చిన్న పిల్లవాడిని సైతం అడిగినా టక్కున చెబుతారని ఏర్గట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సోమ దేవ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుడు రాజారాం యాదవ్‌పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని అటుకులు బుక్కి ఉద్యమం చేఇసిన అని చెప్పుకునే మీ నాయకుడి మీద ఎన్ని కేసులున్నాయో, ఎన్ని రోజులు జైల్లో ఉన్నాడా తెలపాలని డిమండ్ చేశారు. ఇసుక అక్రమ రవాణాలో ఒక్కో వారంలో మీరు మీ నాయకుడు ఎన్ని లక్షలు సంపాదిస్తున్నారో అందరికీ తెలుసన్నారు. ఇసుక అక్రమ రవాణాపై ఎమ్మెల్యే అనుచరులు బహిరంగ చర్చకు రావాలనుకుంటే సమయం, తేది, స్థలం ప్రకటించాలని, ఎమ్మెల్యేనే రాజారాం యాదవ్‌తో చర్చకు రావాలని ఏ విధంగానైన అన్ని రకాలుగా చర్చకు మేం సిద్ధంగానే ఉన్నామని వారు తెలిపారు. ఎవరు చెల్లని పైసో అందరికీ తెలుసని 2004, 2009లో చెల్లని పైసా 2014 లో ఎలా చెల్లిందని , ప్రజలు నమ్మి అధికారం ఇస్తే ఇల్లర రాజకీయాలు చేసి మళ్లీ చెల్లని పైసగా మరోద్దని హితువు పలికారు. రైతు సమన్వయ సమితీలకు రాజకీయాలకు ఏం సంబంధం అని, రైతు సమన్వయ సమితీలో ఉన్న కోఆర్టినేటర్‌లు రాజకీయ ఆరోపణలు చేయడం సిగ్గుచేటని, ముందు రైతుల సమస్యలపై దృష్టిసారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షుడు జింక అనిల్, పీఏసీఎస్ డైరెక్టర్ గంగాప్రసాద్, అశోక్ యాదవ్, దేవన్న, ఎనుగందుల రాజు, దేవదాసు, లోలపు రాజు, సుజన్, పాల్గొన్నారు.

# అధ్వానంగా మారిన కమ్మర్‌పల్లి బస్టాండ్



కమ్మర్‌పల్లి బస్టాండ్ ప్లాట్‌ఫారం



మూత్రశాలలు పనిచేయక బహిరంగా మూత్రవిసర్జన చేస్తున్న ప్రయాణికుడు



వృథాగా పడి ఉన్న మురుగుదొడ్లు

**కమ్మర్‌పల్లి,డిసెంబర్ 31:** కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాం డ్ అధ్వానంగా మారింది. ఈ బస్టాండ్ లో ప్రయానికుల సౌకర్యార్థం కనిసవసతులులేక గత కొంత కాలంగా ఇబ్బందులు ఎదుర్కుంటున్నా ఆర్టీసీ అధికారులు మాత్ర పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రయానికులు ఆరోపిస్తున్నారు. నిజామాబాద్, జగిత్యాల జిల్లాల సరిహద్దులో ఈ బస్టాండ్ ఉండి నిత్య వందల సంక్యలో వివిద డిపోలకు చెందిన బస్సులు వేల సంఖ్యలో ప్రయానికులను చేరవేయగా ఈ బస్టాండ్ మీదుగానే ప్రయానం సాగిస్తాయి. ఏబస్సు ఎప్పుడు వస్తుంది, ఈ బస్సు ఎక్కడికి వెలుతుందని సమాచారం అందివ్వడానికి ఈ బస్టాండ్‌లో కంట్రోలర్ లేడు, ప్రయానికుల సైకర్యార్థం కట్టించిన మరుగుదొడ్లు పనిచేయక బహిరంగ మృత్రవిసర్జన తప్పడంలేదు ఇక మహిళల సంగతి వర్ణనాతీతం. బస్టాండ్ నిర్వహన బాద్యతలు చేపట్టెందుకు ఎవరు లేక పోవడంతో ఆకతాయిల ఆగడాలు అదికమయ్యాయి. ప్రయానికులు బహిరంగ మృత్రవిసర్జనతో పక్కనే ఉన్న ఉన్నత పాఠశాల విద్యార్థులకు దుర్గందం వెదజల్లుతుంది. దీంతో కిటికీలు మూకోవలసిన దుస్థతి నెలకొని ఉంది. ప్రయానికులుకు కనీసం త్రాగునీరు లేదు. బస్సులు సైతం ప్లాట్‌ఫామ్‌విడిచి నాలుపడంతో ప్రయానికులు చెట్లనీడన ఉండి బస్సులకోసం ఎదురు చూసే పరిస్థితులను ఎదర్కుంటున్నారు. బస్టాండ్‌లో సిసి రోడ్డు మంజూరైన ఇప్పటికి పనులు ప్రారంభించిన దఖలాలు లేవు దీంతో గతుకులమయమై రహదారిలతో ప్రయానికులకు సర్కస్‌పీట్లు తప్పడంలేదు. అధికారులు ఇప్పటికైన స్పందించి బస్టాండ్‌లో మరమ్మత్తులు చేపట్టి ప్రయానికులకు సౌకర్యాలు కల్పించాలని ప్రయానికులు, స్థానికులు కోరుతున్నారు.

# మిని బ్రిడ్జికి రక్షణ గోడలు కరువు



ప్రమాదకరంగా మారిన రక్షణ గోడలు లేని మినీబ్రిడ్జి

**వేల్పూర్, డిసెంబరు31:** మండలంలోని జాన్కంపేట్, సాహెబ్ పేట్‌లో గ్రామాల మధ్య వేల్పూర్ మండల కేంద్రానికి వెళ్లే రోడ్డులోని మినీ బ్రిడ్జికి ఇప్పటి వరకు రక్షణ గోడలు నిర్మించలేదు. మండల కేంద్రానికి నాలుగు గ్రామాల ప్రజలతో పాటు ఇతర మండలాల గ్రామాల వారు కూడా వెళ్ళాలంటే ఈ ప్రధాన రోడ్డుగుండానే వెళ్తుంటారు. ఆటోలు, స్కూల్ బస్సులు, ద్విచక్ర వాహనాలు నిత్యం వెళ్త వస్తుంటారు. రాత్రి సమయంలో వెళ్తున్నప్పుడు ప్రయాణికులు ఈ బ్రిడ్జి వద్ద జాగ్రత్తగా వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. బ్రిడ్జికి ఇరువైపులా రక్షణ గోడలు ఏర్పాటు చేయకపోవడం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయం వాహనదారులను వెంటాడుతుంది. ఈ బ్రిడ్జి వద్ద ఎదురెదురుగా వాహనాలు వస్తే ఇబ్బందులు తప్పడం లేదని వాహనదారులు వాపోతున్నారు. బ్రిడ్జి వద్ద వాహనదారులు ఏమాత్రం ఆదమరిచి పై నుంచి ఒర్రె లోయలో పడిపోయే అవకాశలు ఉన్నాయి. కాంగ్రెస్ హయాంలో ఇప్పటి ఎమ్మెల్యే అనిల్ ఈ బ్రిడ్జీ నిర్మాణానికి శంకుస్థాపన చేయగా గత రెండేళ్ల క్రితం ఇప్పటి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డ ప్రారంభోత్సవం చేశారు. అయినప్పటికీ బ్రిడ్జికి ఇరు వైపులా రక్షణ గోడలు నిర్మించకపోవడం పట్ల జాన్కంపేట్, సాహెబ్ పేట్ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహన దారులు అదుపు తప్పి బ్రిడ్జిపై నుంచి పడిపోయే ఆకాశం ఉన్నందున సంబందిత అధికారులు తక్షణమే బ్రిడ్జీకి ఇరువైపులా రక్షణ గోడను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. బ్రిడ్జీకి సమీపంలో పైన రోడ్డు గుంతలుగా మారి ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తోంది.

### బ్రిడ్జికి వెంటనే రక్షణ గోడలు నిర్మించాలి:-

**- జైరాజ్**



జాన్కంపేట్ బ్రిడ్జికి రెండు వైపులా రక్షణ గోడలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ఈ రోడ్డు బ్రిడ్జిగుండా మండల కేంద్రానికి ప్రజలు ప్రయాణిస్తుంటారు. ఇప్పటి వరకు వహన దారులు పలు ప్రమాదాలకు గురయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జికి రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి.

### ప్రమాదం జరగక ముందే రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి..

**- కరంటు బాలయ్య, సాహెబ్‌పేట్**



ప్రమాదాలు జరిగేందుకు మెండుగా అవకాశాలు న్నాందున వెంటనే రక్షణ గోడను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. నిత్యం వాహనాలు ముఖ్యంగా స్కూల్ బస్సులు ఈ రోడ్డు బ్రిడ్జి పై నుంచి వెళ్తుంటాయి. ప్రమాదం జరకముందే అధికారులు స్పందించి రక్షణ గోడలు ఏర్పాటుతో పాటు బిడ్జి పై రోడ్డును బాగు చేయాలి.

## విందు వినోదాలు ఆనందోత్సాహలతో పాత సంవత్సరానికి వీడ్కోలు

**కమ్మర్‌పల్లి, డిసెంబర్ 31 :** 2017 సంవత్సరం ఆదివారం ఆర్ధరాత్రితో ముగియనుండంతో చివరి రోజు 31 సెలబ్రెషన్‌ను మండల యువకులు విందు వినోదాలు ఆనందోత్సవలమధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులందరు ఒక చోట చేరి అనందాలను పంచుకున్నారు. ఆటా పాటలతో పాత సంవత్సరానికి వీడ్కోలు పలికారు. గంతంలో మాదిరి బహింరంగ ప్రదేశాల్లో కాకుండా ఈసారి ఎక్కువశాతం యువకులు ప్రత్యేప్రదేశాల్లో, ఇళ్లలోనే విందుల్లో పాల్గొన్నారు. డిసెంబర్ 31 సందర్భంగా ఆదివారం మండలంలోని మటన్, చికెన్ సెంటర్లు కుక్కింగ్ సెంటర్లు, మద్యషాపులు కిటకిటలాడాయి. కాగా మండల కేంద్రంలోని శ్రీవిద్యాసాయిఉన్నత పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతు 2018 ఆకారంలో పాఠశాల ఆవరణలో కూర్చున్నారు. ఉదయం నుండే పోలీసు వాహనం మండలంలో చక్కర్లు కొట్టింది.

## గాండ్ల తేలికుల సంఘ జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా కమలాకర్

**కమ్మర్‌పల్లి, డిసెంబర్ 31:** గాండ్ల తేలికుల సంఘ యువన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా కమ్మర్‌పల్లికి చెందిన బోడగొడ్డు కమలాకర్ ఎంపికయ్యారు. ఆదివారం ఎడపల్లి మండలం అశోక్‌సాగర్‌లో గాండ్ల తేలికుల సంఘం జిల్లా యువజన విభాగం ఎన్నికలు రాష్ట్ర అధ్యక్షుడు ఇందల్‌వాయి కిషన్, జిల్లా అద్యక్షుడు జిడి సాయన్న అధ్యక్షతన జరుగగా జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమలాకర్ తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకుగాను జిల్లా కార్యవర్గనికి కృతజ్ఞతలు తెలిపారు.




కమలాకర్‌ను సన్మానిస్తున్న రాష్ట్ర జిల్లా అధ్యక్షుడు కిషన్,సాయన్న

## భీమ్‌గల్ 220 కేవీ సబ్‌స్టేషన్ పరిశీలించిన ఎస్ఈ

**భీమ్‌గల్, డిసెంబరు31:** ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇస్తున్న సందర్భంగా భీమ్‌గల్‌లో 220 కేవీ సబ్‌స్టేషన్‌ను ఆదివారం సాయంత్రం ట్రాన్స్‌కో ఎస్ఈ ప్రభాకర్ పరిశీలించారు. పట్టణ శివారులో వున్న 220 కేవీ ద్వారా ఫీడర్లు, (సబ్‌స్టేషన్) 33 కేవీలకు విద్యుత్ సరఫరా అవుతుంది. వీటి పరిధిలో వున్న సక్రమంగా పని చేస్తున్నాయా లేదా అని అక్కడే వున్న ఆపరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ఫీడర్ల వారిగా లోడ్ వివరాలు, వోల్టేజ్ వివరాలు తెలుసుకున్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాలో భాగంగా సబ్‌స్టేషలలో సమస్యలు తలెత్తకుండే విధంగా ఉండేలా జిల్లా ట్రాన్స్‌కో ఎస్ఈ ప్రభాకర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## దోన్‌పాల్‌లో బీజేపీలో చేరిన యువకులు

**మోర్తాడ్,డిసెంబరు31:** మండలంలోని దోన్‌పాల్ గ్రామంలో ఆదివారం బీజేపీ రాష్ట్రనాయకుడు పెద్దోళ్ల గంగారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు బీజేపీలో చేరారు. గ్రామానికి చెందిన ప్రకాశ్, గంగాధర్, ముత్యాల శ్రీనివాస్‌తో పాటు 15 మంది యువకులు పార్టీలో చేరారు. చేరిన యువకులకు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దోళ్ల గంగారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ పరిపాల నాధ్యకత పథకాలకు ఆకర్శితులై పార్టీలో చేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రెంజర్ల గంగారాం, నోముల ముత్యం రెడ్డి, ఒల్లెం సంతోష్, లింగాల రాముగౌడ్, నాగార్జున్‌రెడ్డి, గంగస్వామి, ఈశ్వర్, మారంపల్లి శ్రీనివాస్, సుమన్, నవీన్, సాయన్న, సంపత్, దేవేందర్, రవి, కుంట శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

**మోర్తాడ్, డిసెంబరు31:** మండల కేంద్రంలోని కళావృద్ధాశ్రమంలో ఆదివారం సునీల్ యువసేన సమన్వయ కర్త సంఘం అనిల్ కుమార్ వృద్ధ మహిళలకు పండ్లను పంపిణీ చేశారు. తెరాస నాయకులు ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత సునీల్‌కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలాల ప్రకాశ్, సుదామ్, ఒల్లెం దేవదాస్, వై. రమేశ్, డి. భూమేశ్, బక్కన్న, మంత్రి, సునీల్ యువసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఆర్డీవో

**ఆర్మూర్ అర్బన్, డిసెంబరు31:** ఆర్మూర్ పట్టణంలో పీఆర్టీయూ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆర్డీవో శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ అధ్యక్షుడు ఎన్. కిషన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపాల్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పెంట జలందర్, అశ్వక్ అహ్మద్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, రవికుమార్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

## అధికారులు మారినా.. మారని సమాచార బోర్డు

**భీమ్‌గల్, డిసెంబరు31:** భీమ్‌గల్ మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంబంధిత శాఖ అధికారులు మారి కొత్త అధికారులు వచ్చి మూడు నెలలు గడుస్తున్నా సమాచార బోర్డుపై వారి పేర్లను మార్చక పోవడం సిగ్గు చేటు. మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ ఏడీఏగా గతంలో పదవీ బాధ్యతలు చేపట్టిన శంకర్‌రావు పదవీ విరమణ పొంది మూడు నెలలు గడిచిపోయిన ఇప్పటి వరకు సమాచార బోర్డుపై ఆ పేరును ఆ శాఖ అధికారులు మార్చకపోవడంతో కార్యాలయానికి వచ్చే వారు విస్మయానికి గురవుతున్నారు. పదవీ విరమణ పొందిన అధికారి స్థానంలో కొంతకాలం ఆర్మూర్‌కు చెందిన ఏడీఏ రామారావ్‌నాయక్ అదనపు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆ తరువాత కే. మల్లయ్య పూర్తి బాధ్యతలు తీసుకుని నియోజక వర్గంలో ఎనిమిది మండలాలకు ఏడీఏగా విధులు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ పౌర సమాచార అధికారిగా పదవీ విరమణ పొందిన అధికారి పేరు ఉండడం గమనార్హం. ఇకనైనా ఆ శాఖ అధికారులు సమాచార బోర్డుపై ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న అధికారుల పేర్లను రాయించి ప్రజలకు సరైన సమాచారం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## విశ్వకర్మ గుట్టపై ఆంజనేయస్వామికి క్షీరాభిషేకం

**భీమ్‌గల్, డిసెంబరు 31:** భీమ్‌గల్ పట్టణ శివారులోని మోతె రోడ్డులో గల విశ్వకర్మ గుట్టపై ఆదివారం విశ్వకర్మ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి క్షీరాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ఆలయ పూజారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పిమ్మట పంచామృతంతో పాటు క్షీరాభిషేకం, నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘ ఆలయ కమిటీ అధ్యక్షుడు డి. రాజన్న, శ్రీపాద రాములు, మెం డోర రాజన్న, గోవర్ధన్, వినోద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



విశ్వకర్మ గుట్టపై ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

# 'గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్‌లు జమిందారులుగా వ్యవహరిస్తున్నారు'

**మోర్తాడ్, డిసెంబరు 31:** మహత్మాగాంధీ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లు దొరలు, జమిందారులుగా వ్యవహరిస్తున్నారని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల ప్రజా పరిషత్ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజా వేదికను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పీడీ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ప్రజా వేదికలో మోర్తాడ్, ఏర్గట్ల మండలాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్‌లపై జరిగిన పనుల వివరాలను తనిఖీ చేసిన సిబ్బంది గ్రామాల వారిగా వారి అవకతవకలను నివేదికలు వివరించారు. ప్రతీ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లు గ్రామాలలో జరిపిన పనులు రికార్డుల ప్రకారం లేవని తనిఖీ చేసిన సిబ్బంది సభకు వివరించారు. ప్రతీ గ్రామంలో నాటిన మొక్కలకు రికార్డులకు పొంతన లేదని పీడీ వెంకటేశ్వర్లు



మోర్తాడ్ సామాజిక తనిఖీలో మాట్లాడుతున్న పీడీ వెంకటేశ్వర్లు

నిలదీశారు. గ్రామాలలో జమిందారులుగా వ్యవహరిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లపై ఆగ్రహం వ్యక్తం చేస్తు ఇది ప్రజాస్వామ్యం దేశమని మీరు కాకుంటే ఇక్కృరిని ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. దొన్కల్, ధర్మోర గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌లపై పీడీ నిలదీశారు. జాబ్‌కార్డులు కూలీల వద్ద ఉండాలని వారివద్ద ఎందుకు లేవని ప్రశ్నించారు. అయితే సామాజిక తనిఖీ ప్రజా వేదికను ఆదివారం నిర్వహించడం వల్ల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు హాజరు కాలేదు. కేవలం దొన్కల్, ధర్మోర సర్పంచ్‌లు హన్మాగౌడ్, రాజేందర్‌లు మాత్రమే పాల్గొన్నారు. ప్రజా వేదిక మొక్కుబడిగా నిర్వహించారని సర్పంచ్‌లు ఆరోపించారు. ఆదివారం నిర్వహించాల్సిన అవసరం ఏముందని సర్పంచ్‌లు ప్రశ్నించారు. గతంలో జరిగిన సామాజిక తనిఖీ ప్రజా వేదికలో అధికారులు రికవరీ చేయాలని రాసిన ఇప్పటి వరకు రికవరి చేయలేదని సర్పంచ్‌లు వ్యాఖ్యానించారు. ప్రజా వేదికలో ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో నర్సయ్య, ఎంపీపీ కల్లెడ చిన్నయ్య, పంచాయితీ కార్యదర్శులు తిరుపతిరెడ్డి, రమేశ్, కేశనాద స్వామి, జాకీర్ హైమద్, ఎండి ఖాన్, జావీద్ అలీ, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## బెజ్జోర రోడ్డుకు రూ.70 లక్షల మంజూరు

**భీమ్‌గల్,డిసెంబరు31:** బెజ్జోర నుంచి వయా సిద్ధపల్లి మీదుగా లింగాపూర్ వరకు బీటీ రోడ్డు రెన్యూవల్ కోసం ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి 70 లక్షల రూపాయల మంజూరు ఇచ్చారని మండల టీఆర్ఎస్ కన్వీనర్ గుణవీర్‌రెడ్డి, జిల్లా టీఆర్ఎస్ నాయకులు శర్మ నాయకులు తెలిపారు. మూడున్నర కిలో మీటర్ల బీటీ రోడ్డు రెన్యూవల్ కోసం ఈ నిధులు మంజూరు ఇచ్చినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ముచ్కూర్ రోడ్డు నుంచి బడాభీమ్‌గల్ బైపాస్ రోడ్డుకు నిధులు మంజూరు చేసినందున భీమ్ గల్ వీడీసీ చైర్మన్ సీహెచ్ గంగాధర్, ఉపసర్పంచ్ మల్లెల లక్ష్మన్, మూత లింబాద్రి, ఓంకార్, బొయి అశోక్, న ల్లూరి లింబాద్రి, బోదిరె నర్సయ్యలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌కు వెళ్లిన వీరు బైపాస్ రోడ్డుకు నిధులు మంజూరు చేసినందన ఎమ్మెల్యేను సన్మానించి అభినందించారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

**ఏర్గట్ల: డిసెంబర్ 31:** మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలోని శుక్రవారం అమ్మవారి దేవాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణానికి దాతగా ముంబాయికి చెందిన పద్మశాలీ సంఘ సభ్యులు గ్రామాభివృద్ధి కమిటీకి లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఆలయం వద్ద మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.1లక్ష విరాళం అందిస్తున్న పద్మశాలీ సంఘ సభ్యులకు గ్రామ కమిటీ సభ్యులు సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముంబాయిలోని తాళ్లరాంపూర్ పద్మశాలీ అధ్యక్షుడు తాడి కొండ భూమేశ్వర్, బండి లింబాద్రి, నాగేష్, కట్కం గంగాధర్, రాంపెల్లి సురేష్, గ్రామ కమిటీ సభ్యులు, అధ్యక్షుడు అశోక్ యాదవ్, టీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు ఎనుగందుల పూర్ణానందం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# 24 గంటల విద్యుత్ సరఫరా ప్రారంభం



బోరు మోటార్ల ద్వారా పొలాలకు నీరందుతున్న దృశ్యం

▸▸ఉభయ జిల్లాల్లో 13 మిలియన్ల యూనిట్లకు చేరిన వినియోగం ▸▸ రబీలో రైతులకు తప్పిన తిప్పలు

**నిజామాబాద్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి)**

జిల్లాలో వ్యవసాయానికి ఇరవై నాలుగు గంటల విద్యుత్ సరఫరా మొదలైంది. ఇకనుంచి ప్రతీరోజు వ్యవసాయానికి త్రీఫేజ్ కరెంట్ నిరంతరం సరఫరా చేయనున్నారు. రైతులు వేసే పంటలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే లైన్ల మరమ్మతులు చేసి, నెల కిందట ప్రయోగాత్మకంగా ఇచ్చిన ఎన్పీడీసీఎల్ అధికారులు రబీలో అంతరాయం లేకుండా పంటలకు కరెంట్ సరఫరా చేయనున్నారు. ఆటో స్టార్టర్లపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. వారి ఆధ్వర్యంలోనే తొలగించే విధంగా చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలో ఇరవై నాలుగు గంటల విద్యుత్ సరఫరా వ్యవసాయానికి అధికారులు మొదలుపెట్టారు. వ్యవసాయానికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. జనవరి ఒకటి నుంచి పంటల కోసం 24 గంటలే విద్యుత్ సరఫరా చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఆయన ఆదేశాలకు అనుగుణంగా ఈ విద్యుత్ సరఫరా మొదలుపెట్టారు. ఉమ్మడి జిల్లా పరిధిలో మొత్తం 2.6 లక్షల పంపుసెట్లు ఉన్నాయి. వీటి ద్వారానే ఈ రెండు జిల్లాల పరిధిలో యాసంగిలో పది లక్షలకు పైగా ఎకరాలలల సాగవుతుంది. నిజామాబాద్ జిల్లాలో 4 లక్షల ఎకరాలు, కామారెడ్డి జిల్లా పరిధిలో 3లక్షల వరకు ఈ యాసంగిలో సాగవుతుంది. ఈ రెండు జిల్లాల పరిధిలో వరి సాగునే నాలుగు లక్షల ఎకరాల పైగా జరుగుతుంది. మిగులు విస్తీర్ణంలో మొక్కజొన్న, ఎర్రజొన్న, సజ్జ, పొద్దుతిరుగుడు, శనగ, వేరుశనగ, నువ్వు పంటలతోపాటు కూరగాయలు సాగుచేస్తారు. ఈ యాసంగిలో నిజాంసాగర్, ఎస్సారెస్పీ, గుత్ప, అలీసాగర్ ద్వారా 2.20 లక్షల ఎకరాల్లో వరిసాగవుతుంది. వీటితోపాటు పోచారం ప్రాజెక్టు, కౌలాస్‌నాలా, పంప్‌సెట్ల కింద ఇతర పంటలు సాగవుతున్నాయి. ఈ పంటలకు కరెంట్ ఆధారం. జిల్లాలో ఎక్కువగా బోరు బావులున్నాయి. వీటి ద్వారానే కొన్నేళ్లుగా ఈ పంటలు సాగవుతున్నాయి. ఎన్పీడీసీఎల్ ద్వారా విద్యుత్ సరఫరా చేయక ముందు 9 నుంచి 11 మిలియన్ల యూనిట్ల వరకు విద్యుత్ ప్రతిరోజు సరఫరా అవసరం ఉండేది. ప్రస్తుతం 24గంటలు వ్యవసాయానికి మొదలుపెట్టడంతో 13 మిలియన్ల యూనిట్లు వినియోగమవుతోంది. నాట్లు, ఇతర అవసరాల కోసం జనవరి, ఫిబ్రవరి నెలల్లో 15 నుంచి 16 మిలియన్ల యూనిట్ల వరకు జిల్లాలో అవసరం పడుతుంది. ముందుగానే అంచనా వేయడంతో సంస్థ అధికారులు ఈ రెండు నెలలు విద్యుత్‌ను నిరంతరంగా సరఫరా చేయనున్నారు. మార్చి, ఏప్రిల్ నెలలో ఇతర అవసరాలకు విద్యుత్ వినియోగం పెరిగినా, వ్యవసాయ వినియోగం క్రమేణా తగ్గుతుందని వారు అంచనా వేస్తున్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాలకు అనుగుణంగా లైన్ల మరమ్మతులతోపాటు ట్రాన్స్‌ఫార్మర్లు పనులు నిర్వహించారు. కొత్తసబ్‌స్టేషన్లను నిర్మించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో 25 కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణంతోపాటు, పాతవాటి స్థాయిని పెంచారు. లూజ్ లైన్లను సరిచేసి, పలు ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటీని పెంచారు. జిల్లాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండేందుకు 32, 33/11 కేవీ లైన్లను వేశారు. అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు చర్యలు చేపట్టారు. విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు లేకుండా ఉండేందుకు జిల్లాలో 75 నూతన ట్రాన్స్‌ఫార్మర్లు 3.5 కెపాసిటీ కలిగినవి ఏర్పాటుచేశారు. వీటిద్వారా రైతులకు ఎలాంటి విద్యుత్ సరఫరా కాకుండా చర్యలు తీసుకున్నారు. వీటితోపాటు 60 ట్రాన్స్‌ఫార్మర్లు 50ఎంఏ కెపాసిటీ కలిగినవి కొత్తగా ఏర్పాటు చేశారు. వీటితో జిల్లాలో లైన్లను పూర్తిచేశారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతంలో చాలా లైన్లు వరమ్మతులు చేశారు. లైన్లలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరిచేశారు. వ్యవసాయానికి 24 గంటల కరెంట్ సరఫరా చేస్తుండడంతో అధికారులు ఆటోస్టార్టర్ల తొలగింపుపై దృష్టి పెట్టారు. వీటి కారణంగా ఎలాంటి ఇబ్బందులుంటాయో వారికి వివరిస్తున్నారు. రైతులకు నిరంతరం సరఫరా అవుతుండడంతో ఆటోస్టార్టర్లు అవసరముండదని ట్రాన్స్‌కో అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. రైతుల నుంచి బలవంతంగా కాకుండా వారికి అవగాహన కల్పించి, ఆటోస్టార్టర్లను తొలగించేలా ఏర్పాట్లను చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు రోజుల ముందుగానే ఉమ్మడి జిల్లాలో విద్యుత్ సరఫరా మొదలుపెట్టారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 24గంటల కరెంట్ వ్యవసాయానికి సరఫరా చేస్తున్నామని ఎస్ఈ ప్రభాకర్ తెలిపారు. రైతులకు నిరంతరంగా త్రీపేజ్ కరెంట్ సరఫరా చేస్తామన్నారు. జిల్లాలో కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేశామన్నారు. జనవరి, ఫిబ్రవరి నెలలో విద్యుత్ వినియోగం పెరుగుతుందన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా విద్యుత్ అందిస్తామన్నారు.

# ఉత్తర తెలంగాణపై కాంగ్రెస్ దృష్టి

▸▸ 6న ఆర్మూర్‌లో సభ ▸▸ హాజరుకానున్న పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్

**నిజామాబాద్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి)**

కాంగ్రెస్ పార్టీ ఉత్తర తెలంగాణ జిల్లాలపై దృష్టిపెట్టింది. ఎన్నికలకు ఇంకా సంవత్సరం పైగా ఉండడంతో కిందిస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు నేతలు దృష్టిపెట్టారు. ఏఐసీసీ ఆదేశం మేరకు ముఖ్యంగా రైతుల సమస్యలపై దృష్టిపెడుతున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాలు నిర్వహించేందుకు పీసీసీ నిర్ణయించింది. ఉత్తర తెలంగాణలోని రైతాంగం కోసం మొదట సమావేశాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలుస్తుంది. పూర్తిగా రైతులతో నిర్వహించనున్న ఈ సమావేశాలకు మొదట ఆర్మూర్‌ను ఎంపికచేసినట్లు తెలుస్తుంది. ఈ నెల 6న ఆర్మూర్‌లో ఈ సభను నిర్వహించేందుకు ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం. ఒకట్రెండు రోజుల్లో ఈ సమావేశం షెడ్యూల్‌ను ప్రకటించనున్నారు. పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు రాష్ట్రస్థాయి నేతలు, జిల్లాకు చెందిన సీనియర్ నేతలంతా హాజరవుతున్నట్లు తెలుస్తుంది. ఈ సమావేశాలకు జిల్లా నుంచే కాకుండా కామారెడ్డి, జగిత్యాల, నిర్మల్ జిల్లాలకు చెందిన నేతలు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో పూర్తిగా రైతాంగ సమస్యలపై చర్చించనున్నట్లు తెలుస్తుంది. రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించడంతోపాటు వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుపనున్నారు. పంటల దిగుబడి, గిట్టుబాటు ధరలు, మార్కెట్ సౌకర్యం, రైతులకు అందుతున్న రుణాలు, ఇతర అంశాలపై చర్చించనున్నారు. నాలుగు జిల్లాల పరిధిలో ఆదర్శ రైతులుండడంతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్మూర్‌లో సమావేశం జరిగే అవకాశముందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్ తెలిపారు. ప్రాథమికంగా సమాచారం వచ్చిందన్నారు. ఒకటి, రెండు రోజుల్లో ఈ సమావేశంపై పూర్తి వివరాలను వెల్లడిస్తామని తెలిపారు.

# ప్రజా ఉద్యమాలకు బాసటగా టీ మాస్

▸▸ టీ మాస్ జిల్లా కన్వీనర్ వెంకట్రాములు




సమావేశంలో మట్లాడుతున్న పెద్ది వెంకట్రాములు

**బోధన్, డిసెంబరు 31:** ప్రజా ఉద్యమాలకు టీ మాస్ బాసటగా నిలుస్తుందని టీ మాస్ జిల్లా కన్వీనర్ పెద్ది వెంకట్రాములు అన్నారు. ఆదివారం బోధన్‌లో టీ మాస్ వర్క్‌షాప్ ఎస్వీ డిగ్రీ కళాశాలలో కొనసాగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజా ఉద్యమాల నిర్మాణం, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టడం, పాలకుల తీరును ప్రశ్నించడం టీ మాస్ ప్రధాన లక్ష్యమన్నారు. టీ మాస్ ఉద్యమ నిర్మాణానికి అందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్నామన్నారు. గ్రామ కమిటీలు, మండల కమిటీలు నిర్మాణంతోపాటు మహిళలకు అధిక ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలపై జనవరి 11, 12తేదీల్లో ఆందోళనలు, కరపత్రాల ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంగాధర్ అప్ప, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యేశాల గంగాధర్, సుంకరి పోశెట్టి, జంగం గంగాధర్, అంజలి, లక్ష్మి, లింగం పాల్గొన్నారు.

# టీయూ ప్రొఫెసర్‌కు అటవీశాఖలో ఉద్యోగం



**డిచ్‌పల్లి, డిసెంబరు 31:** టీయూలో వృక్షశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ మమత వరంగల్ జిల్లా ములుగు అటవీ ప్రాంత ప్రొఫెసర్ పదవికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ, అటవీ అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృషిచేస్తానని, అడవుల నరికి వేతకు కళ్లెం వేస్తానని పేర్కొన్నారు. మార్చి 1, 2017న టీయూలో ప్రొఫెసర్ పదవిలో ఉద్యోగంలో చేరిన మమత అనతికాలంలోనే మహిళా సెల్ డైరెక్టర్‌గా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా పనిచేశారు. ములుగు అటవీశాఖ ప్రొఫెసర్‌గా ఎంపికైన మమతను టూటా అధ్యక్షుడు డాక్టర్ రాజారాం, ప్రధాన కార్యదర్శి పున్నయ్య అభినందించారు.

# రేపు డయల్ యువర్ సీపీ కార్యక్రమం

**ఖిల్లా, డిసెంబరు 31:** జిల్లా పోలీసు శాఖలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న డయల్ యువర్ సీపీ కార్యక్రమాన్ని సోమవారం సెలవు కారణంగా మంగళవారం నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ కార్తికేయ తెలిపారు. మంగళవారం ఉదయం పదిగంటల నుంచి పదకొండుగంటల వరకు జరుగుతుందని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదులను క్లుప్తంగా, సమస్య అర్థమయ్యేలా వివరించాలన్నారు. ఫిర్యాదు చేసే సమయంలో సమీపంలో ఎటువంటి శబ్దాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఫిర్యాదులు చేయవల్సినవారు 08462-228433కు ఫోన్ చేయాలన్నారు.

### భారీ పోలీసు బందోబస్తు నడుమ

# నూతన సంవత్సర వేడుకలు

**ఖిల్లా, డిసెంబరు 31:** నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ, డిసెంబరు 31 రాత్రి జరుపుకునే సంబురాలకు పోలీసుశాఖ భారీ బందోబస్తును ఏర్పాటుచేసింది. పోలీసు కమిషనర్ కార్తికేయ ఆదేశాల మేరకు ఏసీపీ సుదర్శన్ నేతృత్వంలో వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు ఆదివారం రాత్రి ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పర్యవేక్షించారు.నగరంలోని సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్ పికెటింగ్ ఏర్పాటుచేశారు. నగరంలోని అన్నిచోట్లా వాహనాల తనిఖీ నిర్వహించారు. కొత్త సంవత్సర ఆహ్వాన సంబురాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. రాత్రి సమయాల్లో మద్యం సేవించి ఆందోళన చేసేవారి చర్యలను పోలీసు శాఖ నియంత్రించేందుకు అన్ని చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా ఏసీపీ సుదర్శన్ మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో సంబురాలు జరుపుకునేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ప్రజలు సైతం సంబురాలను ప్రశాంతంగా నిర్వహించుకుని పోలీసుశాఖకు సహకరించాలని ఆయన కోరారు.








# 365 రోజుల గిఫ్ట్!



**న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మనకిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...**

## కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

## చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

## ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్థకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





## ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసిన వారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

## ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

**హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!**

## ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం

2.horse

3. घोड़ा




## సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ




— — దారి కనుక్కోండి



రంగులు వేయండి

## పొడుపు కథలు

పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

## పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

**భావం :** చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.

## జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ..............
2. ESFRH ▶ ..............
3. ASTRT ▶ ..............
4. PTYAR ▶ ..............
5. ENFIDRS ▶ ..............


## జవాబులు

1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS


## సూక్తి

జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్



బొమ్మ గీయండి



చుక్కలు కలపండి



కేక్ కట్ చేస్తున్న బ్రాంచ్ మేనేజర్ సంపత్‌రెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జి సంజీవ్ కుమార్

## 'ఆంధ్రజ్యోతి'లో నూతన సంవత్సర వేడుకలు

నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలోని 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో ఆదివారం అర్ధరాత్రి 2018 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. యూనిట్ బ్రాంచ్ మేనేజర్ కళ్లెపు సంపత్‌రెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జి గుడ్ల సంజీవ్ కుమార్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్క్యులేషన్ ఏజీఎం రామశర్మ, ఏడీవీటీ ఇన్‌చార్జి రాజేశ్వర్, ఏసీఎం పరశురాంగౌడ్, టెక్నికల్ ఇన్‌చార్జి రవి ప్రసాద్, నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్ డెస్క్ ఇన్‌చార్జీలు, సబ్ ఎడిటర్లు, ఏడీవీటీ, సర్క్యులేషన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సదన్ విద్యార్థులకు దుప్పట్లు అందించిన కమాండెంట్



మానవతా సదన్‌లో చిన్నారులతో కమాండెంట్, ఇతర అధికారులు

**డిచ్‌పల్లి, డిసెంబరు 31:** డిచ్‌పల్లిలోని మానవతా సదన్‌లో ఆదివారం వందమంది విద్యార్థులకు కమాండెంట్ దంపతులు సాంబయ్య, లక్ష్మి దుప్పట్లను పంపిణీ చేశారు. బెటాలియన్‌లోని ట్రాన్స్‌పోర్ట్ సిబ్బంది ఈ దుప్పట్లను అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రమణ, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, సంజీవ్‌రెడ్డి, రామకృష్ణ, సదన్‌కేర్ టేకర్ రమేష్ తదితరులు ఉన్నారు.

**దుస్తులను అందజేసిన కమిషనర్..**

మానవత సదన్‌లో ఆదివారం ఆదాయ పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ సంజయ్ విద్యార్థులకు దుస్తులు, బెడ్‌షీట్లు, ఇన్నర్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు యాదగిరి, సాయితేజ, రవీందర్, లక్ష్మీనారాయణ, శంకర్, గంగారాజు, రాజేశ్వర్, సాయి పాల్గొన్నారు.

### ప్రముఖుల నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ఖిల్లా, డిసెంబరు 31:** సోమవారం నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు. శుభకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ దఫేదార్ రాజు, వైస్ చైర్‌పర్సన్ సుమన రెడ్డి, మిషన్‌భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంపీలు కల్వకుంట్ల కవిత, బీబీ పాటిల్, రాజ్యసభ సభ్యుడు డీఎస్, ఎమ్మెల్యేలు బిగాల గణేష్‌గుప్త, బాజిరెడ్డి గోవర్దన్, షకీల్, జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు డాక్టర్ భూపతిరెడ్డి, రాజేశ్వర్, ఆకుల లలిత, వీజీ గౌడ్, నగర మేయర్ ఆకుల సుజాత, డీఐజీ శివశంకర్‌రెడ్డి, కలెక్టర్ రవీందర్‌రెడ్డి, పోలీసు కమిషనర్ కార్తికేయశర్మ తదితరులు ఉన్నారు.


నిజామాబాద్ నగరంలోని ఓ వైన్స్ వద్ద


స్నాక్స్ సెంటర్ వద్ద




తందూరి రోటీ పాయింట్ వద్ద

# వెల్‌కమ్ టు 2018


నూతన సంవత్సర కేక్


నూతన సంవత్సర వేడుకల్లో నిజామాబాద్ విద్యార్థినుల కేరింత




బేకరీలో వినియోగదారుల సందడి ఇలా..



**చూస్తుండగానే కాలచక్రం గిర్రున తిరిగింది. 2017 ముగిసి సోమవారంతో 2018వ సంవత్సరం ప్రారంభమైంది. ఉభయ జిల్లాల ప్రజలు అర్ధరాత్రి 12 గంటలకు నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని పలు వైన్స్‌లు, మాంసం దుకాణాలు, స్నాక్స్ షాపులు, బేకరీలు కిక్కిరిసిపోయాయి. నగరంలోని పలు బేకరీల నిర్వాహకులు నూతన సంవత్సర కేక్‌లను ఆకర్షణీయంగా తయారు చేయడంతో అమ్మకాలు బాగా జరిగాయి.**

◆ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

# వినూత్న క్యాలెండర్!

ఈ పక్క ఫొటోలో కనిపిస్తున్నది 2018 నూతన సంవత్సరం క్యాలెండర్. వారం పేరు ఎలా తెలుసుకోవాలని అనుకుంటున్నారా ? అయితే చదవండి. జనవరి 26వ తేది ఏ వారం అవుతుంది ? చక్రం బొమ్మలో జనవరికి ఎదురుగా కోడ్ 8 ఉంది కదా ? తేదీ 26కి కోడ్ 8 కలుపగా మొత్తం 34 అవుతుంది కదా ? ఈ 34ని 7చే భాగించగా, శేషం 6 వస్తుంది. శేషాన్ని మాత్రమే లెక్కలోకి తీసుకోవాలి. కిందనున్న పట్టికలో 6పైన శుక్రవారం ఉంది. అంటే వచ్చే సంవత్సరం రిపబ్లిక్ డే మంగళవారం అవుతుంది. తేదీని నెల కోడ్‌తో కలిపినప్పుడు అంకె 6 లోపు వస్తే భాగించే పని లేకుండా పట్టికలో డైరెక్ట్‌గా వారాన్ని చూడవచ్చు.

● మద్నూర్, డిసెంబరు 31


వినూత్న 2018 క్యాలెండర్



## న్యూ ఇయర్ వేడుకలకు
# ఆలయాలు దూరం!

» ఉగాదియే మన పండుగ.. న్యూ ఇయర్ వేడుకలు దండగ అంటూ విస్తృత ప్రచారం నిర్వహించిన ధార్మిక సంస్థలు, ఆలయాల కమిటీలు..

**నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు31:** ఆలయాలు న్యూ ఇయర్ వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి. కొత్త సంవత్సరంపేర ఆలయాల్లో నిర్వహించే ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు వంటివి చేపట్టటంలేదు. కొత్త సంప్రదాయానికి ఆలయ పాలక మండలిలు తీసుకున్న నిర్ణయాలు భక్తుల్లో ఆనందాన్ని కలిగిస్తున్నాయి. ఆంగ్ల సంవత్సరం రోజున ఆలయాల్లో సాధారణ రోజుల్లో లాగానే స్వామిని దర్శించుకుని వెళ్లాలని కమిటీలు ప్రకటనలు చేస్తున్నాయి. ఆంగ్ల నూతన సంవత్సరాదిని ఆచరించవద్దని హిందూ ధర్మ సంప్రదాయం ప్రకారం ఉగాది పడుగను నూతన సంవత్సరంగా జరుపుకోవాలని పలు ధార్మిక సంస్థలు వారం రోజులుగా ప్రచారాన్ని చేపట్టాయి. ఆంగ్ల నూతన సంవత్సరం వత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు నిర్వహించే సంప్రదాయం వస్తుంది. చాలా కాలంగా నూతన సంవత్సర వేడుకలు ఇళ్లలో, కాలేజ్‌లలో జరుపుకొనే ఒరవడిగా మారింది. అదికాస్త ఆలయాల్లోసైతం వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతూ ఉండేవి. ఆంగ్ల సంవత్సరం వచ్చిం సమయంలో విపరీతమైన చల్లగాలిలతో ప్రజలు అనారోగ్యానికి గురవుతుంటారు. ఇలాంటి ఎన్నో ఉదహరణలు చూపుతూ ఉగాది పండుగనే కొత్త సంవత్సరం పండుగ అని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. దేవాలయాల్లో సైతం ఇలాంటి బోర్డులను కరపత్రాలను ఉంచి ఉగాది పండుగనే కొత్త సంవత్సరాది కోలాహలాన్ని చూసి యువత సంప్రదాయాన్ని విస్మరించవద్దని అవగాహన కల్పిస్తున్నారు. జనవరి 1 దండగా ఉగాది మన పండుగ అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా ధార్మిక సంస్థలు, ఆర్య సమాజం, పలు స్వచ్ఛంద సంస్థలు కరపత్రాలు ముద్రించి పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తు ప్రచారం చేస్తున్నాయి. న్యూ ఇయర్ వచ్చిందంటేచాలు ప్రపంచమంతటా సందడి సందడిగా మారుతుంది. అందులో దేవాలయాలు నూతన సందంటే చాలు ఆలయాల్లో పెద్ద సంఖ్యలో తరలివచ్చేవారు. ఉగాది పండుగ రోజు కుటుంబ సభ్యులతో మాత్రమే వచ్చే భక్తులు వచ్చేవారు. ఆంగ్ల సంవత్సరం ఇక వద్దంటు ఉగాదియే మన కొత్త సంవత్సరాది అంటూ స్వచ్ఛంద సంస్థలు విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్నాయి. తెలుగు సంప్రదాయంలో వచ్చే ఉగాది పండుగ రోజుల్లో సూక్ష్మక్రిములు విజృంభించవు, చెట్లన్ని చిగురిస్తు జనులకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంటాయి. జనవరి 1న ఈ పండుగగా జరుపుకోవాలని సూచిస్తున్నారు. దేవాదాయశాఖ పరిధిలోని దేవాలయాల్లో న్యూ ఇయర్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టకూడదని మౌఖిక ప్రచారాలు, ఆలయాల్లో ఉన్న రికార్డుల ద్వారా ప్రకటనలు చేస్తు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. భారతదేశం హిందూ సంప్రదాయానికి పుట్టినిళ్లు లాంటిదని విదేశీ సంస్కృతిని భారతీయులు ఆచరించవద్దని ధార్మిక సంస్థలు సూచిస్తున్నారు. దీంతో నిజామాబాద్ జిల్లాలోని పలు ఆలయాల్లో కొత్త సంవత్సరంపేర నిర్వహించే ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు వంటివి చేపట్టటం లేదు. ఉగాది ఉండగ రోజునే ప్రత్యేక పూజలు నిర్వహించాలని పలువురు అర్చకులు భక్తులకు సూచిస్తున్నారు.

### ప్రత్యేక పూజలు నిర్వహించకపోవడం శుభపరిణామం

**- వెంకటేష్, పెద్దబజార్, నిజామాబాద్ జిల్లా**



ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించకపోవడం శుభపరిణామం ఇలాంటి కొత్త సంప్రదాయానికి ఆలయాలు శ్రీకారం చుట్టడం అభినందనీయం. యేటా ఉగాది వంటి పర్వదినాల్లో పూజలు చేయడం మంచిది.

### ఆంగ్ల సంవత్సరాదిన ఎలాంటి ప్రత్యేక పూజలు చేపట్టడంలేదు..



దేవాలయాల్లో ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా ఎలాంటి ప్రత్యేక పూజలను నిర్వహించడంలేదు. ఆలయాల కమిటీలు ఈ మేరకు ఉగాది పండుగ రోజునే ప్రత్యేక పూజలు నిర్వహించాలని న్యూ ఇయర్ రోజున పూజా కార్యక్రమాలు చేపట్టకూడదని నిర్ణయించడం జరిగింది. ప్రతీ ఒక్కరు ఈ విషయాన్ని గమనించి ఆలయాల్లో మామూలు రోజుల లాగానే దర్శించుకుని వెళ్లాలి.

**- కృష్ణమాచార్యులు, సాయి హనుమాన్ దేవాలయ ప్రధాన అర్చకులు, నిజామాబాద్**

# భారీగా మద్యం అమ్మకాలు

**మాక్లూర్ డిసెంబరు31:** నూతన సంవత్సర వేడుకలకు గాను భారీగా మద్యం అమ్మకాలు జరిగాయి. కొత్త సంవత్సరం సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా మారడంతో నాలుగు రోజుల్లోనే రూ. 20 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు మండంలోని మాదాపూర్ ఐఎంఎల్ డిపో నుంచి మద్యం తరలిపోయింది. ఈ రెండు జిల్లాలో 135 వైన్‌షాప్‌లు, 19 బార్‌లు, 2క్లబ్‌లు ఉన్నాయి. ప్రతీ యేడాది మాదిరిగానే డిసెంబరు మాసంలో నిత్యం అమ్మకాలకంటే అదనంగా అమ్మకాలు జరుగుతాయి. గత సంవత్సరం డిసెంబరులో లక్షా 24వేల 596 లిక్కర్ కేసులు, లక్షా 48వేల 185 బీర్‌ల కేసులు అనగా రూ. 66కోట్ల 64లక్షలు అమ్మకాలు జరిగాయి. ఈ యేడాది. లక్షా 42వేల 286 లిక్కర్ కేసులు, లక్షా 91వేల 795 బీర్ కేసులు అనగా 80కోట్ల4లక్షల 51వేల మద్యం విక్రయాలు జరిగాయి. గత సంవత్సరం కంటే సుమారు రూ. 14కోట్ల మద్యం అమ్మకాలు ఎక్కువగా జరిగాయి. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం వైన్స్ అమ్మకాల సమయం పెంచడంతో అమ్మకాలు భారీగా జరుగుతాయని వైన్స్ యజమానులు వెల్లడిస్తున్నారు. సాధరణంగా నిత్యం వైన్స్‌లలో అమ్మకాలు రాత్రి 10గంటల వరకు బార్‌లలో 12గంటల వరకు నిబంధనలు ఉండగా నూతన సంవత్సరం కోసం ప్రభుత్వం నిబంధనలను సడలించి వైన్స్‌లకు రాత్రి 12గంటలు, బార్‌లకు రాత్రి 1గంటల వరకు పెంచింది. డిసెంబర్ 31 ఆదివారం కావడంతో మందుబాబుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. ఉదయం నుంచే వైన్స్ షాప్‌ల వద్ద మందుబాబులు బారులు తీరి మద్యం కొనుగోలు చేస్తున్నారు.



## భక్తి ప్రపత్తులతో గాయత్రీ యజ్ఞం

**నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు31:** దేవీరోడ్‌లో ఆదివారం భక్తి శ్రద్ధలతో గాయత్రీ యజ్ఞాన్ని నిర్వహించారు. గాయత్రి యజ్ఞ వ్యవస్థాపకుడు మూఢ నాగభూషణంగుప్త, తొడ్కునూరి విశ్వనాథ్ గుప్త, సులోచనలు యజ్ఞ కృతిని నిర్వహించగా పండితులు వేద మంత్రోచ్ఛరణలు పఠించారు.










## వైభవంగా అయ్యప్ప పడిపూజ

**నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు31:** నగరంలోని మార్కండేయ మందిరంలో వైభవంగా అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. ఆదివారం రాత్రి జరిగిన ఈ పూజలో అయ్యప్పకు విశేష అర్చన నిర్వహించి భజనలు, భక్తి గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, చింత మణిశేఖర్, రవీందర్‌రెడ్డి, రవిరాజ్, రాజేశ్వర్, రాజు, మాధవ్‌గౌడ్, సుబ్బారావు, తదితర భక్తులు పాల్గొన్నారు.

### సామాజిక సేవా కార్యక్రమాలతో

## జయంతి వేడుక

**ఇందూరు:** సామాజిక సేవా కార్యక్రమాలతో తమ కుమార్తె జయంతి వేడుక జరుపుకోవడం ద్వారా సంతృప్తి పొందుతున్నామని మాధవి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రమణారెడ్డి అన్నారు. అదివారం దివంగత మాధవిరెడ్డి జయంతి వేడుకలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగర శివారులోని స్నేహ సొసైటీ మానసిక వికలాంగుల, అంధుల పాఠశాలో జరుపుకున్నారు. తమ కుమార్తె మాధవి జ్ఞాపకార్థం కంటి ఆసుపత్రికి రూ.25వేలు విరాళంగా అందజేస్తున్నామని బీవీవీ రమణారెడ్డి లక్ష్మీ దంపతులు తెలిపారు. జనవరి 4న బ్రెయిలీ జన్మదినోత్సవం పురస్కరించుకుని కంటి ఆసుపత్రికి మంచాలు ఇస్తున్నామన్నారు. అనంతరం అంధ విద్యార్థులకు బ్రెయిలి పుస్తకాలు, మానసిక వికలాంగ విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'మన బ్రాహ్మణ సమాజ్' క్యాలెండర్ ఆవిష్కరణ

**నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు 31:** మన బ్రాహ్మణ సమాజ్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలో గల గీతాభవన్‌లో మన బ్రాహ్మణ సమాజ్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌శర్మ, మేడిచర్ల ప్రభాకర్, తిరుపతి సుభాష్‌లు క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణుల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలను వారు చర్చించారు.





















## జీపీ కార్మికుల వేతనాలు పెంచాలి: కార్మిక పక్ష నాయకులు

**డిచ్‌పల్లి, డిసెంబరు31:** కొన్నేళ్లుగా గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలను పెంచాలని కార్మిక పక్ష జిల్లా నాయకులు మామిడాల వెంకట్‌ని డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఒక్కో కార్మికునికి కనీస వేతనం రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.




## కేజ్‌వీల్ ట్రాక్టర్‌తో రోడ్లు ధ్వంసం

**జక్రాన్‌పల్లి, డిసెంబరు31:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం కోట్లాది రూపాయలు మంజూరు చేసి బీటీ రోడ్ల నిర్మాణం చేస్తున్నప్పటికీ మూన్నాళ్లకే ధ్వంసం అవుతున్నాయి. బీటీ రోడ్లపై కేజ్‌వీల్ ట్రాక్టర్‌లను నడపడంతో కోట్లు వెచ్చించి నిర్మించిన రోడ్లు యేడాది గడవకముందే ధ్వంసం అవుతున్నాయి. అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మండలంలోని కొలిప్యాక్ నుంచి కలిగోట్ మీదుగా కొరట్‌పల్లి గ్రామానికి వెళ్ళే బీటి రోడ్డును సుమారు 4 కోట్ల రూపాయలతో నిర్మించారు. నిర్మించిన మూన్నాళ్ళకే ఈ బీటి రోడ్లపై కేజ్‌వీల్ ట్రాక్టర్‌లు నడపడంతో రోడ్లు చెడిపోయి అధ్వానంగా తయారవుతున్నయి. మరోహరబాద్ క్రాస్ రోడ్డు నుంచి కొలిప్యాక్ గ్రామానికి వెళ్ళే బీటీ రోడ్డుది ఇదే పరిస్థితి. ఈ రోడ్డుపై కూడా కేజ్‌వీల్ ట్రాక్టర్‌లను నడపడం వలన రోడ్లు ద్వంసం అవుతున్నాయి. సంబందిత అధికారులు తమకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అలాగే వివిధ గ్రామాలలో కూడా బీటి రోడ్లపై కేజ్‌వీల్ ట్రాక్టర్‌లు నడపడం వలన రోడ్లు ధ్వంసం అవుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# హొన్నాజిపేట్‌లో తాగునీటి కటకట

• అడుగంటిన భూగర్భజలాలతో గ్రామస్థుల ఇబ్బందులు

**ధర్పల్లి, డిసెంబరు31:** మండలంలోని ఒన్నాజిపేట్ గ్రామంలో తాగునీటి కష్టాలు శీతా కాలం లోనే ప్రారంభమయ్యాయి. ప్రతీరోజు నీటి కోసం గ్రామస్థుల మధ్య గొడవలు కొనసాగుతున్నాయి. ఈ వారం రోజుల్లో గ్రామ పంచాయతీ నిధుల నుంచి పది బోర్లు వేసినప్పటికీ చుక్కనీరు రాకపోవడంతో చేసేదిలేక గ్రామ పంచాయతీ సిబ్బంది చేతులెత్తేస్తున్నారు. ప్రతీరోజు మంచినీటి గ్రామస్థులు వ్యవసాయ బోర్లను ఆశ్రయిస్తున్నారు. గ్రామ పరిసర ప్రాంతంలో 24గంటల విద్యుత్‌తో భూగర్భ జలాలు అడుగంటి పోయినట్లు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కోబోరు 600 నుంచి 800 ఫీట్ల వరకు వేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని సర్పంచ్ బేల్దారి కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.



వృథాగా ఉన్న వాటర్ ట్యాంక్

మంచినీటి సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపడుతున్నప్పటికీ భూగర్భ జలాలు అడుగంటిన పరిస్థితుల్లో చుక్క నీరు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో దాదాపు 6వేల మంది జనాభా ఉన్నారు. నీటి అవసరాలకు గాను గ్రామంలో నాలుగు వాటర్ ట్యాంకులు ఉన్నాయి. ఆ ట్యాంకులకు నీటిని పంపేందుకు బోర్లలో నీళ్లు లేకపోవడంతో వృథాగా ఉన్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శీతా కాలంలోనే పరిస్థితి ఇలా ఉంటే వేసవిలో మరెంత కష్టకాలం ఉంటుందోనని గ్రామస్థులు బిక్కుబిక్కుమంటున్నారు. కలెక్టర్ ప్రత్యేక నిధులు కేటాయిస్తే తప్ప మంచి నీటి సమస్య గట్టెక్కే పరిస్థితి లేదని గ్రామస్థులు అంటున్నారు. వేసిన పది బోర్లలో దుమ్ము, దూళి తప్ప కనీసం నీటి ఆనవాలు కనిపించడం లేదు. అధికారులు జోక్యం చేసుకొని నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు పేర్కొంటున్నారు. వాటర్ ట్యాంకు ద్వారా నీటిని సరఫరా చేసేందుకు గ్రామ పంచాయతీ సిబ్బంది ఏర్పాట్లు చేస్తున్నారు.




## యూత్ భవనానికి రూ.5లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే బాజిరెడ్డి

**డిచ్‌పల్లి, డిసెంబరు 31:** ఇందల్‌వాయి మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన టైగర్ యూత్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదివారం సర్పంచ్ శేఖర్, సంఘ సభ్యులకు చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో టైగర్‌యూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

రూరల్ ఎమ్మెల్యే బాజారెడ్డి గోవర్ధన్ ఆదివారం ధర్మారం(బి) గ్రామానికి చెందిన వర్ష రాజేష్ అనారోగ్యం కారణంగా ప్రభుత్వం ద్వారా మంజూరైన 40వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అందజేశారు. చెక్ పంపిణీ కార్యక్రమంలో పార్టీ నాయకులు పద్మారావు, నల్లవెల్లి సాయిలు, జగదీష్, సతీష్, పరశురాం, క్రిష్ణ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

### జక్రాన్‌పల్లిలో..

**జక్రాన్‌పల్లి:** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే బాజీరెడ్డి గోవర్ధన్ పంపిణీ చేశారు. టి.గంగుకు లక్ష రూపాయలు మంజూరుకాగా నర్సయ్యకు 20వేలు, టి.మంజుకు 32వేలు, ఆర్.పద్మారావుకు 12500, గంగారెడ్డికి 20వేలు గంగుకు 19వేలు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకాగా బాధితులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పల పెద్దరాజన్న, వైస్ ఎంపీపీ చంద్రకళ, సర్పంచ్‌లు తిరుపతిరెడ్డి, నర్సారెడ్డి, ఎంపీటీసీలు భోజన్న, శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### రూరల్‌లో..

**నిజామాబాద్ రూరల్:** మండలంలోని పలువురికి రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఆదివారం ఎమ్మెల్యే బాజిరెడ్డి నివాసంలో రూరల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో నిజామాబాద్ రూరల్, మోపాల్, జక్రాన్ పల్లి, ధర్పల్లి, ఇందల్‌వాయి, సిరికొండ మండలాల్లోని పలువురికి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు సంతోష్, శ్యామ ముత్యం, టీఆర్ఎస్ యువనేత బాజిరెడ్డి జగన్ పాల్గొన్నారు.

### క్యాలెండర్ ఆవిష్కరణ..

తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులకు చెందిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను రూరల్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆవిష్కరించారు.




## సీఐ చందర్‌రాథోడ్‌కు గిరిజన నాయకుల సన్మానం

**ధర్పల్లి, డిసెంబరు31:** సిఐగా పదోన్నతి పొందిన ధర్పల్లి ఎస్ఐ చందర్‌రాథోడ్‌ను ఆదివారం మండలకేంద్రంలో గల పోలీస్ స్టేషన్‌లో ధర్పల్లి, ఇందల్‌వాయి మండలాలకు చెందిన గిరిజన నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా, పుష్పగుచ్ఛం అందజేశారు. ఎస్‌గా పనిచేస్తున్న చందర్‌రాథోడ్‌కు సీఐగా పదోన్నతి లభించింది. నాయకులు మాట్లాడుతూ పోలీసు స్టేషన్‌కు బాధితులు వచ్చినపుడు వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడంలో చందర్‌రాథోడ్ ఎంతో కృషి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో మండల భంజార సేవా సంఘం అధ్యక్షుడు లాల్ సింగ్, బంజార భేరీ అధ్యక్షుడు శ్రీనివాసనాయక్, మాజీ జడ్పీటీసీ సక్రియానాయక్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మోహన్, గోపి, తదితరులు పాల్గొన్నారు.











నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
నిజామాబాద్ జిల్లా ప్రజలకు, అధికారులకు, అనధికారులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు
2018 Happy New Year
అభినందనలతో...
పి. శాంతకుమారి
మండల విద్యా అధికారి బోధన్




నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, నాయకులకు, అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు
నూతన సంవత్సర & సంక్రాంతి శుభాకాంక్షలు
2018 Happy New Year
అభినందనలతో...
మండల ప్రజలు - వర్ని




నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
నిజామాబాద్ జిల్లా ప్రజలకు, అధికారులకు, అనధికారులకు, నాయకులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
అభినందనలతో...
2018 Happy New Year
ఆకుల దేవిదాస్
శ్రీ సాయి రైస్‌మిల్
గ్రా: కల్యాపూర్, మం: రెంజల్




నూతన సంవత్సర శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, అధికారులకు, టిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
2018
ఇర్ఫాన్ ఖాన్
టీఆర్ఎస్ మైనార్టీ నాయకులు, మం: ఎడపల్లి




నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
నూతన సంవత్సర శుభవేళ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నిండి సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటూ... బోధన్ మండల ప్రజలకు నా యొక్క పాలసీదారులకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
అభినందనలతో...
ముస్కు చంద్రకిరణ్ రెడ్డి
LIC ఏజెంట్, బోధన్, సెల్: 9848806214




నూతన సంవత్సర శుభాకాంక్షలు
గుత్ప భాస్కర్ రెడ్డి
Z.P.T.C., వర్ని
సాంబారి గంగారాం
AMC అధ్యక్షులు, వర్ని
వర్ని, రుద్రూర్ మండల ప్రజలకు, టిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు
2018 Happy New Year
పట్టెపు రాములు
M.P.T.C., అంబం,
రుద్రూర్ (మం)




నూతన సంవత్సర శుభాకాంక్షలు
సొసైటీ డైరెక్టర్స్ మరియు వైస్ ప్రెసిడెంట్స్, సొసైటీ సిబ్బందికి, జాకోరా గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
2018 Happy New Year
అభినందనలతో...
సి.హెచ్. గంగాధర్
పిఎసిఎస్ చైర్మన్, జాకోర, మం: వర్ని




నూతన సంవత్సర & సంక్రాంతి శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, నాయకులకు, అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
అభినందనలతో...
వీరా గౌడ్
తన్వీత
కారుణ్య
శ్రీ లక్ష్మీనరసింహా కల్లు సహకార సంఘం గ్రా: బెల్లాల్, మం: బోధన్




నూతన సంవత్సర శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, డీలర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, వినియోగదారులకు, ప్రజా ప్రతినిధులకు మరియు అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
2018 Happy New Year
న్యూ వెంకటేశ్వర జనరల్ స్టోర్
పాత బస్‌స్టాండ్, బోధన్, నిజామాబాద్ - 503185.
ఫోన్: 222090, 9440056590




నూతన సంవత్సర శుభాకాంక్షలు
శ్రీ ఈటెల రాజేందర్
రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రివర్యులు
శ్రీ మహ్మద్ షకీల్
ఎమ్మెల్యే, బోధన్
శ్రీ ఐమ్మడి గోపి
నిజామాబాద్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, ఎంపిపి, ధర్పల్లి
శ్రీ బట్టు విఠల్
కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు,
కుర్నాపల్లి గ్రామంలో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో జరిగే జెండా ఆవిష్కరణకు జిల్లా ముదిరాజ్ సోదరులకు స్వాగతం.. సుస్వాగతం...
పిస్కి గంగాప్రసాద్
TRS బోధన్ డివిజన్ నాయకులు
ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు




నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
నిజామాబాద్ జిల్లా ప్రజలకు, అధికారులకు, అనధికారులకు, రైతులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
అభినందనలతో...
Happy New Year
2018
అంకం సుభాష్ యాదవ్
సర్పంచ్,
గ్రామం: నీల, మండలం: రెంజల్




నూతన సంవత్సర & సంక్రాంతి శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, నాయకులకు, అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు
నూతన సంవత్సర & సంక్రాంతి శుభాకాంక్షలు
పరిమి కోటేశ్వర్ రావు
జనరల్ సెక్రటరీ, T.S. & A.P. States
CWC, SC, ST, Employees
Welfare Association (Hyd Region)
CWC - Bodhan




నూతన సంవత్సర & సంక్రాంతి శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, నాయకులకు, అధికారులకు, అనధికారులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు నూతన సంవత్సర & సంక్రాంతి శుభాకాంక్షలు
2018
అభినందనలతో...
2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
శ్రీ పోతడి గోపాల్ రెడ్డి - శ్రీమతి సావిత్రి
గ్రా: కల్దుర్కి, మం: బోధన్
వాగ్దేవి విద్యానికేతన్
గ్రా: సాలూరా, మం: బోధన్ & మం: గ్రా: తానూర్, జిల్లా: ఆదిలాబాద్.

## జిల్లా కళాకారిణికి నాట్య మయూరి అవార్డు

**నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు31:** జిల్లాకు చెందిన నృత్య కళాకారిణి రిద్దికి శ్రీ లహరి క్లాసిక్ డ్యాన్స్ ఫౌండేషన్ వారు నాట్య మయూరి అవార్డును ప్రదానం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు అలివేలుమంగ, జయసుధ, ప్రముఖ ఆర్టిస్టులు ఉపేంద్ర, రాజేశ్వరి, రైటర్ శశిబాల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రిద్ది చేసిన నృత్యానికి ప్రశంసలు కురిపించారు.

## 'పెట్టుబడిదారి వ్యవస్థ నిర్మూలనకు ఐక్య పోరాటాలు చేయాలి'

**ఇందూరు, డిసెంబరు 31:** సామ్రాజ్యవాద పెట్టుబడిదారి వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య వాదులు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు కలిసి ఐక్యంగా పోరాటం చేయాలని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం నగరంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సామ్రాజ్య వాదం-దుష్పరిణామాలు అనే అంశంపై జరిగిన సమావేశంలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడుతూ అమెరికా పెత్తందారి వ్యవస్థను నడుపుతోందన్నారు.